TGTEL/25/A3603

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

PUBLISHED FROM HYDERABAD AND VIJAYAWADA

హైదరాబాద్ సంపుటి: 01 సంచిక: 219 గురువారం, జూన్ 25, 2026 పేజీలు :8 వెల.1/-

ఆరోగ్యవంతమైన మెడ్చల్ కోసం నమ్మకమైన వైద్య నిపుణులు

అత్యుత్తమమైన సేవలు,

ప్రతి అడుగులో మరింత శ్రద్ధ.

జైత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

మా ప్రత్యేకతలు

- అత్యవసర & క్రిటికల్ కేర్
- ప్రమాద సేవలు
- ప్రసూతి & గైనకాలజీ
- ఆర్థోపెడిక్స్
- జాయింట్ రీప్లేస్‌మెంట్స్
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ
- పిల్లల వైద్యం & శిశు సంరక్షణ
- న్యూరాలజీ • న్యూరోసర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ • పల్మనాలజీ
- యూరాలజీ • డెర్మటాలజీ
- సైకియాట్రీ • ఫిజియోథెరపీ




నమ్మకమైన వైద్యం | నైతిక వైద్య సేవలు | చికిత్సే ముందుగా | నిపుణుల క్లినికల్ సంరక్షణ

అన్ని ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సౌకర్యం | 24/7 అత్యవసర సేవలు | అత్యాధునిక అంబులెన్స్

+91 85230 89599 +91 86889 09384

www.jaitrahospitals.com • ITI పక్కన, NH 44, చంద్ర నగర్, మెడ్చల్, తెలంగాణ - 501401.

# 'తుంగభద్ర' వాటాల్లో కేంద్రం జోక్యం చేసుకోవాలి

## తెలంగాణ, ఏపీ, కర్ణాటక నీటి వాటాల సమర్థ నిర్వహణకు బోర్డును పటిష్ఠం చేయాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: తుంగభద్ర నుంచి రాష్ట్రానికి రావాల్సిన నికర వాటా జలాల వినియోగానికి.. భాగస్వామ్య రాష్ట్రాలతో సమన్వయ సాధనకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తుంగభద్ర డ్యాం, నదీ ప్రవాహం నుంచి తెలంగాణకు హక్కుగా 15.9 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా, ఇప్పుడు అయిదారు టీఎంసీలకు మించి రావడం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రాజోలిబండ నీటి మళ్లింపు పథకం (ఆర్డీఎస్) కింద జోగులాంబ గద్వాల జిల్లాలోని 75 గ్రామాల్లో 83,987 ఎకరాల ఆయకట్టుకు నీరు అందాల్సి ఉందన్నారు. మూడు రాష్ట్రాల భాగస్వామ్యం ఉన్నందున కేంద్ర జలసంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, ఏపీ, కర్ణాటక నీటి వాటాల సమర్థ వినియోగానికి తుంగభద్ర బోర్డును పటిష్ఠం చేయాలని కోరారు. బుధవారం సాయంత్రం జలసౌధలో తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆర్డీఎస్ ఆనకట్ట ప్రమాదకరంగా మారిందని, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన పనులను గుర్తించాలని కోరారు. ఆర్డీఎస్ డైవర్షన్ కెనాల్ ఆధునికీకరణకు ప్రభుత్వం రూ.59 కోట్లు డిపాజిట్ చేసిందని, పనులు ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. ప్యాకేజీ 1, 2 పనులు చేపట్టలేదని, ప్యాకేజీ 3, 4 పనులు మాత్రం పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. నిలిచిపోయిన మొదటి రెండు ప్యాకేజీల పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో ముగ్గురు సీఎంలతో జరిగే సమావేశంలో ప్రస్తావించాలని నిర్ణయించారు. ఆర్డీఎస్ వద్ద తెలంగాణ భూభాగం వైపు పూడిక నిండిపోవడం వల్ల ఆశించిన విధంగా నీటి మళ్లింపు సాధ్యం కావడం లేదని ఇంజినీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 2004లో నిపుణుల కమిటీ సూచించిన విధంగా ఇప్పటి వరకు పూడికతీత చర్యలు చేపట్టలేదని..తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయించారు. పూడిక పేరుకున్న భూభాగం కర్ణాటకలో ఉండటంతో ఆ రాష్ట్ర సహకారం తీసుకోవాలని చర్చించారు.

పూడికతీతతో పాటు 2004లో నిపుణుల కమిటీ సూచనలను అమలు చేయాలని కేంద్రానికి వినతి పత్రమివ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అప్పటి నివేదికకు ఇప్పుడున్న వాస్తవ పరిస్థితిని విశ్లేషించుకోవాలన్నారు. తుంగభద్ర ఎత్తిపోతల పథకంలో భాగంగా సాధ్యమైనంత నీటిని వినియోగించుకునే ప్రత్యామ్నాయాలు పరిశీలించాలన్నారు. తుమ్మిళ్ల నుంచి నీటిని వాడుకునేందుకు కీలకమైన మల్లమ్మకుంట బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కెపాసిటీ పెంచాలని, వీలైనంత



వేగంగా పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడుతూ తుంగభద్ర పరీవాహక ప్రాంతంలో నీటి నిర్వహణను మెరుగుపరిచే దిశగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు, కేంద్రంతో చర్చలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్డీఎస్ ఆయకట్టుపై ఆధారపడిన రైతుల ప్రయోజనాలకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి**

ఆర్డీఎస్ ఆనకట్ట నుంచి కాలువ ప్రవేశ ద్వారం వద్ద పేరుకుపోయిన పూడికను తొలగించడం, సరైన గ్రేడియంట్లను పునరుద్ధరించడం, నీటి ప్రవాహం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టడం గురించి సమావేశంలో చర్చించారు. నదీ ప్రవాహాన్ని స్థిరీకరించేందుకు రివెట్‌మెంట్ పనుల గురించి నిపుణుల కమిటీ చేసిన సిఫార్సులపైనా చర్చ జరిగింది. తక్షణ చర్యగా డ్రెడ్జింగ్ చేపట్టడం అత్యంత ఆచరణ సాధ్యమైన పరిష్కారాలతో ఒకటిగా సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. కాలువ హెడ్ వద్ద పేరుకుపోయిన పూడికను శాస్త్రీయంగా తొలగించడం ద్వారా కాలువ ప్రవాహాన్ని మెరుగుపరచవచ్చని ఇంజినీర్లు సూచించారు. డ్రెడ్జింగ్, కాలువ హెడ్ అభివృద్ధి పనులు, ఆధునికీకరణ చర్యలు, ప్రత్యామ్నాయ ఎత్తిపోతల పథకాలు, ఇలా అన్ని ప్రత్యామ్నాయాలపై సమగ్ర కార్యాచరణ, ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి, నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్, ఇరిగేషన్ సెక్రటరీ శ్రీధర్, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్‌మిత్తల్, ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రిని కలిసిన ఆర్డీఎస్ రైతులు**

సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆర్డీఎస్ రైతులు కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. లిఖిత పూర్వకంగా వినతిపత్రాన్ని అందజేశారు. ఏపీ, కర్ణాటక సీఎంలతో మాట్లాడి..సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని రైతులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# ప్రమాద బీమాకు నేడు శ్రీకారం

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. అందులో భాగంగా నేడు వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం కల్పించనుంది. నేడు (గురువారం) మధ్యాహ్నం 3 గంటలకు రవీంద్ర భారతి వేదికగా సిఎం రేవంత్ రెడ్డి ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రారంభించనున్నారు. ప్రమాద బీమాకు సంబంధించి సుమారుగా 14 బ్యాంకులతో ప్రభుత్వం నేడు ఎంఓయూ చేసుకోనుంది. గతంలో ఉద్యోగులు ప్రమాదాలకు గురైతే వారి కుటుంబాలకు ఎటువంటి ఆర్థిక తోడ్పాటు అందేదికాదు. అందుకే ఈ ప్రభుత్వం ఈ ప్రమాదబీమాను అందించాలని దీనివల్ల ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలుగుతుందని నిర్ణయించింది. ఈ సౌకర్యంతో ఉద్యోగుల కుటుంబాలకు ప్రమాద బీమా, వైకల్య రక్షణ, విమాన ప్రమాద బీమా వంటి అదనపు భద్రతా ప్రయోజనాలు అందుబాటులోకి రానున్నాయి. అయితే, ప్రమాదబీమా సౌకర్యాన్ని కొన్ని బ్యాంకులు జీతం బేసిక్ పే ఆధారంగా ఈ ప్రమాద బీమాను చెల్లించనున్నాయి.

ప్రమాదబీమా సౌకర్యం ఉద్యోగులకు, పెన్షనర్లకు వర్తించనుండగా, శాశ్వత వైకల్యం, పాక్షిక వైకల్యం 60 సంవత్సరాలలోపు వారికే వర్తించనుంది. ఇక, ఎయిర్‌లైన్స్ ప్రమాదంలో దుర్మరణం చెందితే ఒక్కో బ్యాంకు ఒక్కో విధంగా ఉద్యోగులకు, పెన్షనర్లకు ఈ పరిహారాన్ని చెల్లించనున్నాయి. సహజ మరణాలకు ఈ ప్రమాదబీమా సౌకర్యం వర్తించదు. దీనివల్ల ఉద్యోగుల సామాజిక భద్రత మరింత బలోపేతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రమాద బీమా పథకం ద్వారా ఉద్యోగులకు కోటి నుంచి 1.5 కోట్ల వరకు వ్యక్తిగత ప్రమాద మరణ బీమా కవరేజీ అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం పేర్కొంది. కొన్ని బ్యాంకులు విమాన ప్రమాద బీమాను రూ.2 కోట్లు, మరికొన్ని బ్యాంకులు రూ.3కోట్లు వరకు విమాన ప్రమాద బీమా సౌకర్యాన్ని అందించనున్నాయి. దీంతోపాటు శాశ్వత సంపూర్ణ వైకల్యం, పాక్షిక వైకల్యం ఉద్యోగికి జరిగినప్పుడు ఈ ప్రమాద బీమా పూర్తి రక్షణ కల్పిస్తుందని ప్రభుత్వం తెలిపింది. ఏదైనా అనుకొని ప్రమాదం సంభవించినప్పుడు ఉద్యోగి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఈ బీమా రక్షణ కల్పిస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

ఈ పథకం కేవలం రెగ్యులర్ ఉద్యోగులకే కాకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఇతర తాత్కాలిక ఉద్యోగులకు కూడా వర్తించనున్నాయి. ప్రభుత్వ ఉద్యోగుల కోసం బ్యాంకులు పోటీపడి మరింత మెరుగైన సేవలు, అధిక బీమా కవరేజీ, డిజిటల్ సదుపాయాలను అందిస్తున్నాయి. దీనివల్ల ఉద్యోగులకు మరింత మెరుగైన ప్రయోజనాలు అందనున్నాయి. దీనివల్ల ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక భరోసా కలుగనుంది. ఈ అవగాహన ఒప్పందంతో లక్షలాది మంది ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఒప్పంద ఉద్యోగుల జీవితాలకు మరింత భద్రత, నమ్మకం, రక్షణ కల్పిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన టిజిఓ**

ప్రతిష్టాత్మకమైన జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తున్నందుకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం (టిజిఓ) అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్‌లు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, పాల్గొనే బ్యాంకుల మధ్య నేడు జరగనున్న అవగాహన ఒప్పందాన్ని ఈ సంఘం స్వాగతిస్తోంది. ఇప్పటికే అన్ని ఉద్యోగ సంఘాల నాయకులకు జిఏడి నుంచి ఆహ్వానం అందింది. దీంతో అన్ని సంఘాల నాయకులు తమ సంఘం కార్యవర్గాన్ని రావాలని సూచించారు.

# మెట్రో విస్తరణపై ముందడుగు

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణపై కీలక ముందడుగు పడింది. సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన విజయవంతం అయ్యింది. మెట్రో 1, మెట్రో 2 ఫేజ్ అంశాలపై అధ్యయానికి కన్సల్టెంట్‌గా ఎస్‌బిఐసిఏపిఎస్‌ను నియమించాలని, సిఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రులు అంగీకారం తెలిపారు. అయితే, ఎస్‌బిఐసిఏపిఎస్ కన్సల్టెంట్ నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణను చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనం, విస్తరణపై కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. హైదరాబాద్ మెట్రో ఫేజ్-× స్వాధీనం, ఫేజ్-×× విస్తరణపై ఉన్న ఆటంకాలను తొలగించేందుకు ము ఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రులతో వరుసగా రెండు రోజులు సమావేశమయ్యారు. తొలు త సోమవారం రాత్రి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర గృహ ని ర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహ ర్ లాల్ ఖట్టర్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఉదయం కేంద్ర మంత్రి ఖట్టర్ నివాసంలో ఈ అంశంపై చర్చించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్- × వాల్యూయేషన్, ఫేజ్-× స్వాధీనానికి అవసరమైన రుణ సేకరణ, రుణ సంస్థ ఎంపిక, మెట్రో ఫేజ్-×× విస్తరణ, నిర్మాణ వ్యయం, అందుకు అవసరమైన రుణ సేకరణ అంశాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్ ను నియమించాలని కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏకాభిప్రాయానికి వ చ్చారు. కన్సల్టెంట్‌గా ఎస్‌బిఐసిఏపిఎస్‌ని ఎంపిక చేశారు.

# కెసిఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు కేటీఆర్

ఖమ్మం జిల్లా, జూన్, 24 : రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారుసత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# కొత్త సీఎస్ గా సంజయ్




తెలంగాణ ప్రభుత్వ పరిపాలన యంత్రాంగంలో అత్యున్నత స్థాయిలో కీలక మార్పు సంభవించబోతోంది. రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత సీఎస్ కే రామకృష్ణారావు సుదీర్ఘ పదవీ కాలం ఈ నెల 30వ తేదీతో ముగియనుంది. అదే రోజున సంజయ్ జాజు బాధ్యతలను స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారికంగా ఉత్తర్వులు ఇంకా వెలువడాల్సి ఉంది. 1992 బ్యాచ్, ఉమ్మడి ఏపీ క్యాడర్ సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు. విభజన సమయంలో తెలంగాణకు వెళ్లారు. ప్రస్తుతం డెప్యుటేషన్ పై కేంద్రంలో పని చేస్తోన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు డీఓపీటీ ఆయనను మాతృ క్యాడర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ విరమణకు వారం ముందే కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ బదిలీ ప్రక్రియను పూర్తి చేసింది. మరిన్ని కనుగొనండి ాజూనీతీబిబ దాదాపు 13 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత సంజయ్ జాజు తిరిగి మాతృ రాష్ట్ర సర్వీసుల్లో చేరబోతున్నారు.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా. సంజయ్ జాజుకు కేంద్ర స్థాయిలోని వివిధ కీలక శాఖల్లో వివిధ హోదాల్లో పని చేసిన అనుభవం ఉంది. 13 సంవత్సరాల పాటు పలు మంత్రిత్వ శాఖల్లో ఉన్నత పదవులు నిర్వహించారు. కేంద్ర సమాచార, ప్రసారాలు, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా పని చేశారు. ఉమ్మడి ఏపీలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పనిచేసి సమర్థుడిగా గుర్తింపు పొందారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా సంజయ్ జాజు వైపు మొగ్గు చూపినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం మౌలిక వసతుల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించింది. మూసీ నది పునరుజ్జీవనం, హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్, నూతన గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలు, ప్రతిపాదిత బుల్లెట్ రైలు కారిడార్ల అభివృద్ధి, అలాగే భారత్ ఫ్యూచర్ సిటీ వంటి భారీ ప్రాజెక్టులకు కేంద్ర నిధులు, అనుమతులు సాధించాల్సి ఉంది. 4.4ఐ 826 ఈ మెగా ప్రాజెక్టుల పురోగతికి ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ విభాగాలు, విభిన్న మంత్రిత్వ శాఖల నుంచి త్వరితగతిన అనుమతులు సాధించడం ఎంతో కీలకం. ఢిల్లీ అధికార వర్గాల్లో మంచి సమన్వయం, విస్తృత పరిచయాలు కలిగిన సంజయ్ జాజు అయితేనే ఈ బాధ్యతలకు అత్యంత యోగ్యుడని రేవంత్ రెడ్డి భావిస్తోన్నారు.

## ప్ర రా బి నేటిమాట..

యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు; ఇది శరీరం, మనస్సు మరియు ఆత్మలను ఏకం చేసే జీవన విధానం. ఇది మనలోని శక్తిని, ఏకాగ్రతను పెంపొందించి, పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందిబి

చదివి.. చూసి... తెలుసుకునే జ్ఞానం కన్నా అనుభవం గొప్పది. చేసే కష్టం కన్నా వహించే ఓర్పు గొప్పది. జీవితంలో అన్నింటికన్నా మానవత్వం గొప్పది

- ప్రమీల రాణి బి

# సంపాదకీయం

గురువారం, జూన్ 25, 2026

## లక్షల లెక్కలు కాగితాలపై?


### కోట్ల లెక్కలు క్షేత్రస్థాయిలో!

మనం ఎప్పుడూ కొన్ని తప్పుడు ప్రశ్నలు అడుగుతూంటాం.ఒక ఎంపీ జీతం ఎంత?ఒక ఎమ్మెల్యేకు ఎన్ని అలవెన్సులు వస్తాయి?ప్రజాప్రతినిధులకు ఎన్ని సౌకర్యాలు ఉన్నాయి? ఇలాంటివే?సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో, టీ స్టాళ్ల దగ్గర? ఈ చర్చ ఎక్కువగా జరుగుతుంది. కానీ ఈ క్రమంలో అవసరమైన ఓ ప్రశ్న మాత్రం ఎక్కడో మిస్సవుతోంది. అదేంటో తెలుసా?ఒక ఎంపీ కావడానికి ఎంత ఖర్చవుతుంది? ఒక ఎమ్మెల్యే సీటు గెలవడానికి ఎంత డబ్బు ఖర్చవుతుంది అని. ఎందుకంటే ..2024 ఎన్నికల్లో భారతదేశం ఖర్చు చేసిన మొత్తం అమెరికా ఎన్నికల ఖర్చును కూడా దాటిపోయింది. అదెంత..అలా ఎలా జరిగింది అంటారా?దేశం మొత్తం కలిపి 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఖర్చైన మొత్తం డబ్బు దాదాపు ?1.35 లక్షల కోట్లు అని నివేదికలు చెబుతున్నాయి. ఈ సంఖ్య ఎంత పెద్దదంటే? భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు? ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రజాస్వామ్యంగా కూడా మారుతోందా అనే ప్రశ్నను లేవనెత్తే స్థాయిలో ఉంది.ఎన్నికల ఖర్చు గ్రాఫ్ 2014 ? ?30,000 కోట్లు2019 ? ?60,000 కోట్లు 2024 ? ?1,35,000 కోట్లుఅంటే? కేవలం 10 ఏళ్లలో ఎన్నికల ఖర్చు నాలుగు రెట్లు పెరిగిందిఎన్నికల సంఘం ప్రకారం ఒక లోక్‌సభ అభ్యర్థి గరిష్టంగా ?95 లక్షలు మాత్రమే ఖర్చు చేయాలి. ఎమ్మెల్యే అభ్యర్థులకు కూడా పరిమితి ఉంది. కాగితాలపై చూస్తే అంతా బాగానే కనిపిస్తుంది. కానీ రాజకీయాలను దగ్గరగా గమనించే వారికి ఒక విషయం స్పష్టంగా తెలుసు.ఎన్నికలు నామినేషన్‌తో మొదలవ్వవు. దానికి నెలల ముందు నుంచే మొదలవుతాయి. ప్రచారానికి టీమ్ లు , సోషల్ మీడియా టీమ్‌లు, సర్వేలు, వ్యూహకర్తలు, కార్యకర్తల నిర్వహణ, సమావేశాలు, ర్యాలీలు? ఇవన్నీ అధికారిక లెక్కల్లో కనిపించవు.అందుకే ఒక తీవ్రమైన పోటీ ఉన్న ఎంపీ స్థానం కోసం ?30 కోట్ల నుంచి ?50 కోట్ల వరకు ఖర్చవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని అసెంబ్లీ స్థానాల్లో కూడా ఖర్చు ?10 కోట్ల నుంచి ?25 కోట్ల వరకు వెళ్తోందని అంచనాలు ఉన్నాయి.ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే పోస్టర్లు, పాంప్లేట్లు, కొన్ని సభలు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. డిజిటల్ వార్ రూమ్స్. డేటా అనలిటిక్స్. మీడియా ప్రకటనలు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు. ప్రత్యేక పీఆర్ టీమ్ లు. హెలికాప్టర్లు. భారీ కాన్వాయ్‌లు. వేలాది మంది కార్యకర్తల నిర్వహణ. ఇవన్నీ చూస్తే? ఎలక్షన్స్ ఇప్పుడు కార్పొరేట్ మార్కెటింగ్ క్యాంపెయిన్ గా అనిపిస్తున్నాయి.ఖచ్చితంగా చెప్పాలంటే ?ఒక కంపెనీ తన ఉత్పత్తిని అమ్మడానికి ఎంత ప్లాన్ చేస్తుందో? రాజకీయ పార్టీలు కూడా ఓటును పొందడానికి అంతే ప్రణాళికతో పనిచేస్తున్నాయి.సంఖ్య వినడానికి పెద్దగా అనిపిస్తుంది. కానీ దాని పరిమాణం అర్థం కావాలంటే మరో కోణంలో చూడాలి. ఆ డబ్బుతో వేలాది ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించవచ్చు. వందలాది ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మించవచ్చు. లక్షల మంది విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించవచ్చు. కానీ ఆ మొత్తం డబ్బు కేవలం కొన్ని వారాల ఎన్నికల ప్రచారంలో ఖర్చయిందంటే ఆశ్చర్యం వేస్తుంది. ఇవి లేకుండా ఎన్నికలలో పోటీ చెయ్యలేమా అంటే..పోటీ ప్రపంచంలో తప్పదు అంటారు.ఎన్నికల సమయంలో నగదు, మద్యం, బంగారం, బహుమతులు పట్టుబడ్డాయనే వార్తలు మనం తరచూ చూస్తుంటాం. కానీ వాటి మొత్తం విలువ ఎప్పుడైనా గమనించారా?2019 ఎన్నికల్లో సీజ్ చేసిన నగదు, బంగారం, మద్యం, డ్రగ్స్ తదితర వస్తువుల విలువ ?3,477 కోట్లు. 2024లో అది ?10,000 కోట్లకు పైగా చేరింది.అంటే ఐదేళ్లలో దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. పట్టుబడింది ఇంత ఉంటే? పట్టుబడనిది ఎంత ఉంటుంది? ఒక్క సారి ఆలోచించండి.మనం ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌కు వెళ్తాం. కొన్ని నిమిషాల్లో పని అయిపోతుంది. కానీ ఆ ఒక్క ఓటు కోసం రాజకీయ వ్యవస్థ ఎంత ఖర్చు పెడుతోందో లెక్కలు తెలిస్తే మతిపోతుంది. అంచనాల ప్రకారం 2024 ఎన్నికల్లో ఒక్కో ఓటరుపై సగటున దాదాపు ?1,400 ఖర్చయింది. అంటే నలుగురు ఓటర్లు ఉన్న ఒక కుటుంబం కోసం సగటున ?5,600.ఒక ఓటు కోసం ఇంత ఖర్చు పెట్టే వ్యవస్థ? ఆ ఓటు వెనుక ఉన్న పౌరుడి జీవితాన్ని మెరుగుపరచడానికి ఎంత ఖర్చు పెడుతోంది? అని.ప్రజాస్వామ్యం అందరికీ అవకాశం ఇవ్వాలి. కానీ ఎన్నికలు రోజు రోజుకీ మరింత ఖరీదైనవిగా మారుతున్న కొద్దీ ఒక ప్రమాదం పెరుగుతోంది. సామర్థ్యం ఉన్నవాళ్లు కాదు? సంపద ఉన్నవాళ్లు ముందుకు వచ్చే పరిస్థితి ఏర్పడుతోంది.ఎన్నికలు అంటే అభ్యర్థుల మధ్య పోటీగా కాకుండా? ఆర్థిక శక్తుల పోటీగా మారే ప్రమాదం వచ్చేసింది. ఈ క్రమంలో రాజకీయాల్లోకి రావాలనుకునే ఒక సాధారణ ఉపాధ్యాయుడు, ఒక రైతు, ఒక సామాజిక కార్యకర్తకు నిజంగా అవకాశం ఉంటుందా?అందుకే ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే నాయకుల జీతాలను మాత్రమే కాదు? ఎన్నికల్లో ప్రవహిస్తున్న డబ్బును కూడా ప్రశ్నించారు.

- ఎడిటర్

# అదిలాబాద్ ఎయిర్ పోర్టుకు లైన్ క్లియర్

అదిలాబాద్, జూన్ 24, (న్యూస్ పల్స్)వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా సరికొత్త పుంతలు తొక్కబోతోంది. జిల్లా అభివృద్ధికి గేట్‌వేగా మారనున్న అదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయని, త్వరలోనే దీనికి శంకుస్థాపన జరగనుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారికంగా ప్రకటించారు. ఢిల్లీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారుల మధ్య జరిగిన ముఖాముఖి భేటీలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుపై అత్యంత కీలకమైన అవగాహన కుదిరిందని, దీంతో జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం కాబోతోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటుపై ఉన్న అన్ని అనుమానాలకు ఈ ఢిల్లీ సమావేశం తెరదించిందని ఎమ్మెల్యే వివరించారు. ఎయిర్‌పోర్ట్ కోసం ఇప్పటికే గుర్తించిన 1,880 ఎకరాలకు అదనంగా, రన్‌వే విస్తరణ , భద్రతా ప్రమాణాల దృష్ట్యా మరో 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించనుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కు తక్షణమే 80 ఎకరాలు కేటాయించి, అక్కడ ఆధునిక టెర్మినల్ భవనం, విమాన రాకపోకలకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయడానికి ఒప్పందం కుదిరింది. భూసేకరణ



నిధుల విషయమై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూర్తి సానుకూలత వ్యక్తం చేశారని పాయల్ శంకర్ స్పష్టం చేశారు.విమానాశ్రయ పరిధిలోని హైటెన్షన్ విద్యుత్ లైన్ల మార్పిడి కోసం రూ.340 కోట్లు, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం సుమారు రూ.600 కోట్ల వ్యయానికి రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఎయిర్‌పోర్ట్ ద్వారా కేవలం ప్రయాణికుల రాకపోకలే కాకుండా, భారీ స్థాయిలో కార్గో సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీనివల్ల ఆదిలాబాద్ జిల్లాలో ఉత్పత్తయ్యే వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తులను దేశ విదేశాలకు నేరుగా ఎగుమతి చేసే సువర్ణావకాశం లభిస్తుందన్నారు. అంతేకాకుండా, విమానాల నైట్ హాల్టింగ్, రిపేర్ల కోసం ప్రత్యేక హ్యాంగర్లు ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉందన్నారు. భూసేకరణ ముగిసిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డిల చేతుల మీదుగా శంకుస్థాపన చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు.ఎయిర్‌పోర్ట్‌తో పాటు జిల్లా యువతకు మరో భారీ తీపి కబురును ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఆదిలాబాద్ రూరల్ మండల పరిధిలోని రామాయి?రాంపూర్ గ్రామాల మధ్య ప్రతిపాదిత 'రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ' నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల అనుమతులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలోనే దీనికి కూడా శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. రాబోయే ఒకటి నుంచి రెండేళ్ల వ్యవధిలోనే ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్తి చేసి, సిమెంట్ ఉత్పత్తిని ప్రారంభించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ భారీ పరిశ్రమ ద్వారా స్థానికంగా ఉండే సుమారు 2,000 మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా , పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.జిల్లాలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలికేలా అదిలాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న సున్నపురాయి నిల్వలను టెండర్ల ద్వారా మరికొన్ని సిమెంట్ పరిశ్రమలకు కేటాయించే అంశంపై కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక చర్చలు జరుపుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు. జిల్లాకు ఇంతటి భారీ మేలు జరుగుతున్న తరుణంలో ప్రతిపక్షాలు అనవసర రాజకీయ విమర్శలు మానుకుని, అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టులకు సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమంగా మట్టి తరలింపు




మెదక్, జూన్ 24, (న్యూస్ పల్స్)సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలో అనుమతుల పేరుతో అక్రమ మట్టి రవాణా, ఇటుక బట్టీల నిర్వహణపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ రంగం విస్తరించడంతో ఇటుకల డిమాండ్ పెరిగింది. దీంతో మండలంలోని పలు ప్రాంతాల్లో అనుమతిలేని ఇటుక బట్టీలు ఏర్పాటు చేశారు. అయితే కొన్ని ఇటుక బట్టీలు నిబంధనలు పాటించకుండా నిర్వహించబడుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇటుకల తయారీ కోసం చెరువులు, కుంటలు, వ్యవసాయ భూముల నుంచి నల్లమట్టిని అక్రమంగా తవ్వి బట్టీలకు తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో భూసారం తగ్గిపోవడంతో పాటు వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. బట్టీల నుంచి వెలువడే పొగ, ధూళి కారణంగా గాలి కాలుష్యం పెరిగి ప్రజలు శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల పేరుతో పంట పొలాలకు అవసరమని అనుమతులు పొందిన కొందరు వ్యక్తులు ఆ మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో కొందరు రాత్రింబవళ్లు చెరువుల నుంచి నల్లమట్టి తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. పర్యావరణ నిపుణులు కూడా ఇటుక బట్టీల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచిస్తున్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై అధికారులు తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఇటుక బట్టీలకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. చెరువులు, కుంటలు, సొంత పట్టా భూముల్లో మట్టి తవ్వకాల కోసం ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతులు తీసుకోవాలి. రైతుల పేరుతో అనుమతులు పొంది ఇటుక బట్టీలకు మట్టి తరలించినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. త్వరలో ప్రత్యేక విచారణ నిర్వహించి అనుమతులు లేని ఇటుక బట్టీలను సీజ్ చేస్తా. రైతుల పేరుతో అనుమతులు పొంది ఇటుక బట్టీలకు మట్టి తరలించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అనుమతుల్లో పేర్కొన్న ట్రాక్టర్లనే మట్టి రవాణాకు ఉపయోగించాలని, ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలి. అనుమతి లేకుండా చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి తవ్వకాలు జరిపితే కేసులు నమోదు చేస్తాం. అనుమతులు లేకుండా చెరువులు, కుంటలు లేదా ఇతర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు నిర్వహిస్తే సంబంధిత ట్రాక్టర్లు, జేసీబీలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం. మట్టి తవ్వకాలు, రవాణా కోసం రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. అక్రమం గా నల్లమట్టి లేదా మొరం రవాణా చేస్తూ పట్టుబడితే వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# షాద్ నగర్ లో ఫుల్ డిమాండ్

రంగారెడ్డి, జూన్ 24, (న్యూస్ పల్స్)హైదరాబాద్ దక్షిణ ప్రాంత రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో షాద్ నగర్ అకస్మాత్తుగా హాట్ టాపిక్‌గా మారింది. రీజినల్ రింగ్ రోడ్ సౌత్ పార్ట్ కనెక్టివిటీకి తోడు, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుకు ఇది అత్యంత సమీపంలో ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఈ రెండు భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పుణ్యమా అని గత కొంతకాలంగా స్తబ్దంగా ఉన్న షాద్ నగర్ పరిసరాల్లో ఓపెన్ ప్లాట్ల వ్యాపారం మళ్లీ అనూహ్యంగా పుంజుకుంటోంది. లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్‌కు ఇది గోల్డెన్ జోన్ గా భావిస్తున్నారు.ముచ్చర్ల పరిసరాల్లో నిర్మించతలపెట్టిన ఫ్యూచర్ సిటీలో రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ , డిజిటల్ హెల్త్ సిటీ, స్కిల్ యూనివర్సిటీ వంటి మెగా ప్రాజెక్టుల వల్ల దక్షిణ హైదరాబాద్ రూపురేఖలు మారబోతున్నాయి. ఈ డెవలప్‌మెంట్ జోన్‌కు షాద్ నగర్ ఒక కనెక్టింగ్ గేట్‌వేలా మారుతోంది. ఇక్కడ స్థిరాస్తి కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఐటీ, ఫార్మా, పరిశ్రమల రంగాల్లో రాబోయే ఉపాధి అవకాశాల వల్ల భూముల ధరలకు తిరుగుండదనే అంచనాలు మార్కెట్‌లో వ్యక్తమవుతున్నాయి. దీంతో ఐటీ కారిడార్‌తో పోలిస్తే సామాన్యులకు, మధ్యతరగతి వర్గాలకు సైతం అందుబాటు ధరల్లో ప్లాట్లు దొరికే ఏకైక ప్రాంతం ఇదే కావడంతో కొనుగోలుదారులు ఇటువైపు క్యూ కడుతున్నారు.నేషనల్ హైవే-44 హైదరాబాద్-బెంగళూరు బైపాస్ పై ఉన్న షాద్ నగర్‌కు రీజినల్ రింగ్ రోడ్ అదనపు బూస్ట్‌గా నిలవనుంది. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్ ఖరారు కావడం, బడ్జెట్ కేటాయింపులపై స్పష్టత రావడంతో చుట్టుపక్కల ఉన్న సాగుభూములు అకస్మాత్తుగా వెంచర్లుగా మారుతున్నాయి. ఈ అంతర్గత అనుసంధానత వల్ల నగరంలోని ఏ మూలకైనా, విమానాశ్రయానికైనా నిమిషాల వ్యవధిలో చేరుకునే అవకాశం ఉండటంతో ల్యాండ్ వాల్యూస్ వేగంగా పెరుగుతున్నాయి.

ఈ నేపథ్యంలోనే ప్రముఖ వెంచర్ డెవలపర్లు గ్రీన్ ఫీల్డ్ ప్లాట్లు, గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్లను డీటీసీపీ అనుమతులతో శరవేగంగా మార్కెట్లోకి తెస్తున్నారు.ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ ప్రకారం.. షాద్ నగర్, జడ్చర్ల, బాలానగర్ , కొత్తూరు రూట్లలో ఓపెన్ ప్లాట్ల కొనుగోలు కోసం వారాంతాల్లో సైట్ విజిట్‌లు భారీగా పెరిగాయి. షార్ట్ టర్మ్ లాభాల కంటే, ఐదు నుంచి ఎనిమిదేళ్ల లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌తో వచ్చే వారికి ఇది అత్యంత సురక్షితమైన మరియు లాభదాయకమైన ప్రాంతమని క్రెడాయ్ ప్రతినిధులు సైతం విశ్లేషిస్తున్నారు. ఫ్యూచర్ సిటీ శంకుస్థాపన పనులు క్షేత్రస్థాయిలో ఊపందుకుంటే, ఇక్కడి ప్లాట్ల ధరలు ఊహించని రీతిలో డబుల్ అయ్యే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రియల్ ఎస్టేట్ లో ఓవర్ సప్లై థియరీ...మిగిలిపోతున్న భారీ వెంచర్లు

హైదరాబాద్ జూన్ 24, (న్యూస్ పల్స్)హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఒక సైలెంట్ క్రైసిస్ నడుస్తోంది. ఒకప్పుడు ఇండియాలోనే అత్యంత వేగంగా దూసుకుపోయిన ఈ ప్రాపర్టీ మార్కెట్, ఇప్పుడు విపరీతమైన ఓవర్‌సప్లై సమస్యతో కొట్టుమిట్టాడుతోంది. హైదరాబాద్ లోకల్ మార్కెట్‌లో దాదాపు 35 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ నిపుణులు డాక్టర్ నంది రామేశ్వరరావు గారి అంచనా ప్రకారం? హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా అంతటా కలిపి లక్షల అపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి లేదా పనులు పూర్తికాక మధ్యలోనే నిలిచిపోయాయి.సోషల్ మీడియాలో కేవలం ఒక 50 వేల ఫ్లాట్లే అమ్ముడుపోకుండా ఆగిపోయాయని జరుగుతున్న ప్రచారంలో అస్సలు నిజం లేదని ఈ సంచలన నిజాలు స్పష్టం చేస్తున్నాయి. గ్రౌండ్ రియాలిటీ అంతకంటే చాలా ఘోరంగా ఉంది. అందుకే ఇండస్ట్రీ ఇన్‌సైడర్స్ ఈ పరిస్థితిని బిల్డర్లు, ఇన్వెస్టర్లు, ఏజెంట్ల పాలిట గా అభివర్ణిస్తున్నారు.ఈ తీవ్రమైన మందగమనం అటు ప్రీమియం హై-రైజ్ లగ్జరీ ప్రాజెక్టులను ఇటు స్టాండ్-అలోన్ మల్టీ-స్టోరీ బిల్డింగులను సమానంగా దెబ్బతీసింది.

ది హై-రైజ్ క్లస్టర్స్ : వెస్టర్న్ హైదరాబాద్‌లోని మెయిన్ ఐటీ కారిడార్స్?ముఖ్యంగా కోకాపేట్, నార్సింగ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, తెల్లాపూర్ ఏరియాల్లో ఆకాశాన్నంటిన ల్యాండ్ రేట్ల వల్ల బిల్డర్లు విపరీతంగా అంతస్తుల మీద అంతస్తులు కట్టేశారు. ఒక్క కోకాపేట్ ఏరియాలోనే వేలాది హై-రైజ్ ఫ్లాట్లు ఫైనల్ స్టేజ్‌కు రాగా, ఇంకా వేల సంఖ్యలో ఫ్లాట్లు ప్లానింగ్, కన్స్ట్రక్షన్ స్టేజ్‌లో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఎకరం భూమి ధర 2019లో ?39 కోట్ల నుండి ఇటీవల ఏకంగా ?237 కోట్లకు చేరింది. పెట్టిన ఖర్చు రికవర్ చేసుకోవడానికి బిల్డర్లు భారీ హై-రైజ్ కాంప్లెక్స్‌లు కట్టక తప్పలేదు.

ది స్టాండ్-అలోన్ మార్కెట్

లగ్జరీ జోన్స్ కాకుండా బయట చూసుకుంటే? కూకట్‌పల్లి, బాచుపల్లి, నాగోల్, ఉప్పల్, పటాన్ చెరు లాంటి ఏరియాల్లో 5 నుండి 10 అంతస్తులు ఉండే వేలాది స్టాండ్-అలోన్ బిల్డింగ్స్ వెలిశాయి. ఈ ప్రాంతాల్లోని లక్షలాది 2ఃఊఖ, 3ఃఊఖ ఫ్లాట్లను



కొనడానికి ఇప్పుడు జనాలు అస్సలు ముందుకు రావట్లేదు.డిమాండ్ ఈ రేంజ్‌లో ఒక్కసారిగా పడిపోవడానికి కొన్ని బలమైన జియోపొలిటికల్ మాక్రో ఎకనామిక్, మరియు లోకల్ ఫ్యాక్టర్స్ కారణమయ్యాయి: 1. టెక్ లే-ఆఫ్స్ మరియు ఇన్‌కమ్ ఇన్సెక్యూరిటీ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్‌ను నడిపించింది ఐటీ ఉద్యోగులే . అయితే గ్లోబల్ టెక్ లే-ఆఫ్స్, కంపెనీల స్ట్రాటజీలు మారడం, మరియు ఎంట్రీ లెవెల్ పనులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (రీప్లేస్ చేయడం వల్ల ఉద్యోగ భద్రత పై అందరికీ డౌట్ వచ్చింది. ఒకప్పుడు లగ్జరీ మార్కెట్‌ను శాసించిన, భారీ శాలరీలు తీసుకునే ఐటీ ప్రొఫెషనల్స్? ఎప్పుడు ఉద్యోగం ఊడుతుందో అనే భయంతో పెద్ద పెద్ద కొనుగోళ్లను పోస్ట్‌పోన్ చేసుకుంటున్నారు. 2. అఫోర్డబిలిటీ డిస్‌కనెక్ట్ భూమి రేట్లు విపరీతంగా పెరగడం వల్ల 2,000+ స్క్వేర్ ఫీట్లు ఉండే ప్రీమియం హై-రైజ్ అపార్ట్‌మెంట్ల ధరలు ?2 కోట్ల నుండి ?5 కోట్ల రేంజ్‌కు చేరాయి. సాధారణంగా ?2 కోట్ల నుండి ?4 కోట్ల ఫ్లాట్ కొనాలంటే? 25% డౌన్‌పేమెంట్ ( కట్టి, మిగతా దానికి హోమ్ లోన్ లు చెల్లించాలి. దీనికోసం కొనేవాడికి సంవత్సరానికి కనీసం ?50 లక్షల నుండి ?60 లక్షల ఆదాయం (నెలకి దాదాపు ?4 లక్షల శాలరీ) ఉండాలి. అంత సీన్ ఉన్న జనాలు మార్కెట్లో చాలా తగ్గిపోయారు. 3. డిస్ట్రెస్ రీసేల్స్ పెరగడంఈ భయం కేవలం కొత్తగా కొనేవాళ్లలోనే లేదు. 2014-2024 మధ్య మార్కెట్ పీక్స్‌లో ఉన్నప్పుడు ప్రాపర్టీస్ కొన్న వేలాది మంది ఐటీ ఎంప్లాయిస్ మరియు ఇన్వెస్టర్లు? ఇప్పుడు ఉద్యోగాలు పోయి లేదా శాలరీ కట్స్ వల్ల భారీ హోమ్ లోన్ లు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. దీనివల్ల మార్కెట్లోకి సెకండరీ "డిస్ట్రెస్ సేల్స్" (నష్టాలకైనా సరే అమ్ముకోవడం) విపరీతంగా పెరిగాయి. వీరు తక్కువ రేటుకే ఫ్లాట్లను వదిలించుకోవడానికి ట్రై చేస్తుండటం బిల్డర్ల మార్కెట్‌ను మరిన్ని తిప్పలు పెడుతోంది.

4.హైడ్రా" ఇంపాక్ట్ మరియు పాలసీ మార్పులు

కొత్త గవర్నమెంట్ వచ్చాక తెచ్చిన హైడ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ వల్ల చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తన రూటు మార్చడంతో ఈ పానిక్ కాస్త తగ్గినప్పటికీ? మొదట్లో వచ్చిన కూల్చివేతల భయం వల్ల జనాలు డబ్బులు పెట్టడానికి భయపడి వెనకడుగు వేశారు.లావాదేవీలుభారీగా పడిపోయినప్పటికీ, బిల్డర్లు ఇప్పటికే భారీ ల్యాండ్ కాస్ట్స్ వల్ల చాలా తక్కువ మార్జిన్స్‌తో రన్ అవుతున్నారు. కాబట్టి రే?ట ఏమీ దారుణంగా పడిపోవు. ధరలు తగ్గించడానికి బదులు, డెవలపర్లు కస్టమర్లను ఆకర్షించడానికి డిలేడ్ ఈఎంఐ స్కీమ్స్ బంగారం, లేదా లగ్జరీ కార్ల వంటి ఆఫర్లను ఇస్తున్నారు.సొంతంగా నివసించడానికి ఇల్లు కొనాలనుకునే నిజమైన ఎండ్-యూజర్స్ కోసం డాక్టర్ రామేశ్వరరావు గారు ఒక మంచి సలహా ఇస్తున్నారు. మార్కెట్లో నెలకొన్న ఈ స్తబ్దత ఒక అరుదైన, లాభదాయకమైన అవకాశం ."గడిచిన రెండేళ్లుగా రేట్లు పెద్దగా పెరగలేదు, బిల్డర్లు కూడా బార్గెన్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మీ దగ్గర గనుక ఫైనాన్షియల్ స్టెబిలిటీ ఉంటే, ఇల్లు కొనడానికి ఇదే కరెక్ట్ టైమ్. మళ్లీ ఇలాంటి ఛాన్స్ రాకపోవచ్చు." అయితే, బిల్డర్లు రేరా అప్రూవల్స్ రాకముందే భారీ డిస్కౌంట్లు ఇస్తామనే "ప్రీ-లాంచ్" విషయంలో ఆయన గట్టి వార్నింగ్ ఇచ్చారు. అప్రూవల్ లేని ప్రాజెక్టులపై 90% అమౌంట్ ముందే కట్టేయవద్దని బయర్లను కోరారు; ఎందుకంటే దాదాపు 80% మంది చిన్న/కొత్త బిల్డర్లు ప్రస్తుతం ప్రాజెక్టులను టైమ్‌కి డెలివరీ చేయలేక చేతులెత్తేస్తున్నారు.మీ జీవితకాల సంపాదనను ఇన్వెస్ట్ చేసే ముందు ఖచ్చితంగా బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేయాలి: ఆన్‌లైన్‌లో రేరా నంబర్ వెరిఫై చేయండి, లీగల్ టైటిల్స్, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ (ఇఅ) చెక్ చేయండి, మరియు అమ్మే వ్యక్తి/సంస్థ ఖచ్చితంగా రిజిస్టర్డ్ ల్యాండ్ ఓనర్ లేదా జాయింట్ వెంచర్ పార్టనర్ అవునో కాదో కనుక్కోండి.

# ఐటీ కారిడార్‌లో 5 ఎకరాల భూమికి హైడ్రా ఫెన్సింగ్

**రూ. వేయి కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా**

హైదరాబాద్, జూన్ 24: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజ్‌లోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది. సర్వే నంబరు 42లో మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే మార్గంలో అత్యంత విలువైన భూమిని కాజేయాలని కొంతమంది ప్రయత్నించారు. అక్కడ రెండు తాత్కాలిక షెడ్డులు వేసి ఒక గదిని కూడా నిర్మించారు. 5 ఎకరాల చుట్టూ రేకుల షీట్లతో ప్రహరీ కూడా నిర్మించే క్రమంలో హైడ్రాకు రెవెన్యూ శాఖ నుంచి ఫిర్యాదు అందింది. ఎన్నో ఏళ్లుగా ఈ భూమి తనదిగా చెబుతూ ఎవరినీ అటువైపు రానీయకుండా అడ్డుకుంటున్న పరిస్థితుల్లో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. రెండు తాత్కాలిక షెడ్డులతో పాటు.. నిర్మించిన గదితో పాటు ఫెన్సింగ్‌ను హైడ్రా తొలగించింది. మొత్తం ఆక్రమణలు తొలగించిన తర్వాత 5 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. అలాగే ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఈ భూమి విలువ దాదాపు రూ. వెయ్యికోట్ల వరకూ ఉంటుందని అంచనా.

# విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు కృషి చేయాలి : డీఈఓ వాసంతి



పాల్వంచ, జూలై 24 : విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అన్నారు. పాల్వంచలోని కేటీపీఎస్ ఏ కాలనీలో గల పిఎం సిరి (జడ్.పి.హెచ్.ఎస్) బాలికల ఉన్నత పాఠశాలను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల ఫేస్ రికగ్నైజేషన్ ( ఎఫ్ ఆర్ ఎస్) ఉపాధ్యాయుల, విద్యార్థుల అటెండెన్స్ ను పరిశీలించారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులు అందరూ కూడా ఎఫ్ ఆర్ ఎస్ నమోదు చేయాలని, అలాగే పాఠశాలకు సమయ పాలన పాటించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఉచితంగా అందజేసిన పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలను తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్ లో వాటిని నమోదు చేయాలని తెలిపారు. పాఠశాలకు క్రమం తప్పకుండా విద్యార్థులు వచ్చే విధంగా, విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులకు కనీస సామర్థ్యాల పెంపుదల కోసం ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఆమెతో పాటు మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీరామ్ మూర్తి, పాఠశాల హెచ్ఎం రమాదేవి ఉన్నారు.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు బెయిల్ మంజూరు



సింగరేణి సంస్థపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు ఊరట లభించింది. బాల్కసుమన్‌కు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.25 వేల పూచీకత్తుతో హైకోర్టు బాల్క సుమన్‌కు బెయిల్ మంజూరు చేసింది.తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సమావేశంలో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసు స్టేషన్‌లో నమోదు కాగా.. గత నెల 29న అక్రమంగా అరెస్ట్ చేసిన పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించారని తెలిసిందే.అక్రమ కేసులో అరెస్టై చంచల్‌గూడ జైలులో ఉన్నబాల్క సుమన్‌ను ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. బాల్క సుమన్ 25 రోజుల పాటు జైలులోనే ఉండగా.. ఎట్టకేలకు బెయిల్ లభించింది

## ఎస్ఐఆర్ పై అవగాహన కలిగి ఉండాలి : భూక్య హరిసింగ్

తుంగతుర్తి, జూన్ 24 : ఎస్.ఐ.ఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ భూక్య హరిసింగ్ అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 25 నుండి భారత ఎన్నికల సంఘం నిర్వహించే ఎస్ ఐ ఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంలో భాగంగా మీ ఇంటికి వచ్చే బిఎల్‌వోలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. బిఎల్‌వోలతో పాటు ప్రతి పార్టీ నుండి ఒక బీఎల్ఎ (బూత్ లెవెల్ ఏజెంట్) ను నియమించినట్లు తెలిపారు. బిఎల్‌వోలు అడిగిన సమాచారాన్ని వారికి అందించి ఓటర్లు తమ ఓటును కాపాడుకోవాలన్నారు. ఎస్ ఐ ఆర్ ముఖ్య ఉద్దేశం డూప్లికేట్ ఓట్లను, చనిపోయిన వ్యక్తుల ఓట్లు తొలగించడం జరుగుతుందన్నారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ అవగాహన కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ దయానందం, డిప్యూటీ తాసీల్దార్ కంటమయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు.. మేయర్ కళ్లముందే మ్యాన్‌హోల్‌లో పడిపోయిన వ్యక్తి..



నైరుతి రుతుపవనాలు ముంబై నగరాన్ని చేరుకున్నాయి. దీంతో నగరంలో నిన్నటి నుంచి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉదయం మేయర్ రీతూ తావ్డే వర్ష పరిస్థితులను సమీక్షించటం కోసం బయటకు వచ్చారు. దాదార్, హింద్‌మాతా, గాంధీ మార్కెట్ ఏరియాల్లో పర్యటించారు. ఈ నేపథ్యంలోనే ఊహించని సంఘటన చోటుచేసుకుంది. రీతూ తావ్డే ఫుట్‌పాత్‌పై ఉండి అధికారులతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి అటు వైపు నడుచుకుంటూ వచ్చాడు.రీతూ తావ్డే కళ్ల ముందే తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో పడిపోయాడు. డ్రైనేజీ నీటితో పూర్తిగా కప్పబడిపోయిన మ్యాన్‌హోల్‌ను అతడు గుర్తించలేకపోయాడు. అటువైపు నడుచుకుంటూ వచ్చి అందులో పడిపోయాడు. మేయర్ వెంట ఉన్న సిబ్బంది వెంటనే స్పందించారు. అతడిని బయటకు తీసుకువచ్చారు. మ్యాన్‌హోల్‌లో పడిపోయిన ఆ వ్యక్తిని బీఎంసీలో పని చేసే పారిశుద్ధ్య కార్మికుడిగా గుర్తించారు. ఈ ఘటన నేపథ్యంలో మేయర్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాన్‌హోల్స్ తెరిచి ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.రీతూ తావ్డే మీడియాతో మాట్లాడుతూ.. 'మ్యాన్‌హోల్ శుభ్రం చేయటం కోసం దాని మూతను తెరిచి ఉంచారు. దాని చుట్టూ హెచ్చరిక బోర్డులను కూడా ఉంచారు. రోడ్డుపై అలాంటి హెచ్చరిక బోర్డులు ఉన్నపుడు జనం జాగ్రత్తగా ఉండాలి. బీఎంసీ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను, గోడలపై అతికించిన పోస్టర్లను ప్రజలు ఒకటికి రెండు సార్లు చదవాలని కోరుతున్నాను' అని అన్నారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ఇరాన్‌కు వెళ్లేవారికి భారత్ తాజా హెచ్చరిక..

**అప్రమత్తంగా ఉండాలని సూచన..**



ఇరాన్‌లో భద్రతా పరిస్థితులు కొంత మెరుగుపడినప్పటికీ, అత్యవసరమైతే తప్ప అక్కడకు వెళ్లవద్దని భారత పౌరులకు టెహ్రాన్‌లోని ఇండియన్ ఎంబసీ సూచించింది. అమెరికా–ఇరాన్ మధ్య యుద్ధం ముగింపు ప్రకటనతో అక్కడ ఇప్పుడిప్పుడే పరిస్థితులు సద్దుమణుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత ఎంబసీ తమ అడ్వైజరీని సవరించి తాజా సూచనలు చేసిందిఇటీవలి సానుకూల పరిణామాల నేపథ్యంలో ప్రయాణ సూచనలను సవరించినట్లు భారత రాయబార కార్యాలయం తెలిపింది. అయినప్పటికీ తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఇరాన్‌కు అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని భారతీయులకు సూచించింది. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయులు లేదా తప్పనిసరిగా అక్కడికి వెళ్లాల్సిన వారు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపింది స్థానిక పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, ఇరాన్ ప్రభుత్వ అధికారిక ఆదేశాలను పాటించాలని రాయబార కార్యాలయం పేర్కొంది ఇరాన్‌లో ఉన్న భారతీయులు తమ వివరాలను భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకోవాలని, తాజా సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్‌లు, సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుంటూ ఉండాలని సూచించింది.

# 'మేమిద్దరం మాట్లాడుకున్నాం'.. సీఎం విజయ్ బర్త్‌డే వివాదంపై రజినీకాంత్ క్లారిటీ!

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు సూపర్‌స్టార్ రజినీకాంత్ బహిరంగంగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై రజినీకాంత్ స్పందించారు. బుధవారం చెన్నైలో జరిగిన తన కొత్త చిత్రం 'ధర్మన్' లాంచ్ కార్యక్రమంలో ఆయన ఈ వివాదానికి తెరదించారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మీడియా అడిగిన ప్రశ్నకు రజినీకాంత్ బదులిస్తూ, తామిద్దరం ఇప్పటికే వ్యక్తిగతంగా (ప్రైవేట్‌గా)



మాట్లాడుకున్నామని దీనిపై చర్చలు అవసరం లేదని తెలిపాడు. జూన్ 22న ముఖ్యమంత్రి విజయ్ 52వ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, కమల్ హాసన్, కీర్తి సురేష్, ఖుష్బూ సుందర్, మోహన్‌లాల్, త్రిష సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు బహిరంగంగా శుభాకాంక్షలు తెలిపారు. అయితే విజయ్‌కి రజినీకాంత్ విష్ చేయకపోవడంపై కొందరు ట్రోల్స్ చేయడం మొదలుపెట్టారు. గతంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా రజినీకాంత్ బహిరంగంగా స్పందించకపోవడంతో ట్రోల్‌కి గురికాగా.. మరోసారి ఆయనను టార్గెట్ చేశారు నెటిజన్లు. అయితే తాజాగా ఈ వివాదానికి ముగింపు పలికాడు రజినీకాంత్.ఇక సినిమాల విషయానికి వస్తే, రజినీకాంత్ నటిస్తున్న 'ధర్మన్' చిత్రాన్ని అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నారు. కమల్ హాసన్‌కు చెందిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఈ చిత్రం ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతోంది. ఈ సినిమాను 'పడయప్ప' (నరసింహా), 'వేట్టయాడు విళయాడు' (రాఘవన్) చిత్రాల కలయికగా దర్శకుడు అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు కోసం గతంలో సుందర్ సి, సిబి చక్రవర్తి వంటి పేర్లు పరిశీలనకు రాగా, చివరకు అశ్వత్ మారిముత్తు దర్శకుడిగా ఎంపికయ్యారని రజినీకాంత్ తెలిపారు. ఈ చిత్రంలో రజినీకాంత్ ఒక పవర్‌ఫుల్ డాక్టర్ పాత్రలో కనిపించనున్నారు. సిమ్రాన్, రాశి ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ, ప్రదీప్ ఇ రాఘవ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్లు అన్బరివ్ కూడా ఈ భారీ ప్రాజెక్టులో భాగమయ్యారు.

## ఛత్రోంకీ గూంజ్‌తో దేశవ్యాప్త కార్యక్రమం: కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ, జూన్ 24: దేశ విద్యావ్యవస్థలోని సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఛత్రోం కీ గూంజ్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా జూన్ 25వ తేదీన దేశంలోని 28 ప్రధాన నగరాల్లో ప్రత్యేక మీడియా సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. నీట్ ప్రశ్న పత్రం లీక్ అంశంలో కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. గత 12 ఏళ్లుగా విద్యారంగంలో ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, భావజాల ఆధిపత్యానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది.దేశంలో ప్రస్తుతం నిరుద్యోగ సమస్యతో పాటు యువతలో ఉపాధి సామర్థ్య లోపం కూడా తీవ్రమైందని ఆందోళన వ్యక్తం చేసింది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యారంగంపై ఆసక్తి ఉన్న పౌరులు అందరినీ ఈ జాతీయ చర్చలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ పిలుపు నిచ్చింది.హైదరాబాద్‌లో ఛత్రోంకి గూంజ్ కార్యక్రమంలో పార్టీ నేత విక్రాంత్ భూరియా పాల్గొంటారని తెలిపింది. అలాగే దేశవ్యాప్తంగా వివిధ ప్రధాన నగరాల్లో జరిగే సమావేశాల్లో గౌరవ్ గోగోయ్, పవన్ ఖేరా, కన్హయ్య కుమార్, సుప్రియా శ్రీనేట్ తదితర సీనియర్ నేతలు పాల్గొంటారని వివరించింది.

## నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్సీ రమణ



జగిత్యాల : జగిత్యాల గానకోకిల కళానికేతన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని బీఆర్ఎస్ నాయకుడు, ఎమ్మెల్సీ ఎల్ రమణసన్మానించారు. జగిత్యాల క్యాంప్ కార్యాలయంలో కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎలగందుల రవి, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల అశోక్ కుమార్, న్యాయ సలహాదారులుగా ముసుకు దామోదర్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చిట్ల రవి, తోకల రమేష్ బాబు, జంగిలి గోపి, కుత్తలా రమణ, లలిత మనోహర్ రాజ్, ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్, నాయకులు వొళ్ళలా గంగాధర్, తేలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'ఓటరు సవరణ పకడ్బందీగా నిర్వహించాలి'



భూదాన్ పోచంపల్లి, జూన్ 24 : ఓటర్ల జాబితా సవరణను బిఎల్‌వోలు పకడ్బందీగా నిర్వహించాలని భూదాన్ పోచంపల్లి మండల తాసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జలాల్‌పూర్ గ్రామం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సర్వేకి సంబంధించిన కిట్లు, ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా అర్హులందర్నీ ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. బూత్ పరిధిలోని ఇండ్లకు వెళ్లి అర్హులైన ఓటరు సమాచారాన్ని అధికారులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ కడారి నర్సిరెడ్డి, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ వియ్యాల భిక్షమయ్య, ఆర్.ఐ లు సుధాకరరావు, సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, చిలువేరు బాల నరసింహ, కుడికాల బలరాం, గోడల ప్రభాకర్, మేకల చొక్కా రెడ్డి, జెల్ది నరసింహ, ముప్పిడి శ్రీనివాస్, భారత గిరివాస్, కొంక భాను, పగిడిమర్రి రాజు పాల్గొన్నారు.

# కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్.. శిథిలాల కింద డజన్ల కొద్దీ వర్కర్లు..



కోల్‌కతా, జూన్ 24: పశ్చిమ బెంగాల్‌లో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్ కుప్పకూలిన ఘటనలో డజన్ల కొద్దీ వర్కర్లు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇద్దరు వర్కర్లు చనిపోయినట్లు తెలుస్తోంది. కోల్‌కతాలోని తరతలలో బుధవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు చెబుతున్న వివరాల మేరకు.. తరతలలో వేర్‌హౌస్ నిర్మాణం జరుగుతోంది. దాదాపు 50 మందిదాకా వర్కర్లు బుధవారం వేర్‌హౌస్‌లో పని చేస్తున్నారు. మధ్యాహ్నం ఉన్నట్టుండి వేర్‌హౌస్ కుప్పకూలిపోయింది. వర్కర్లు అందరూ శిథిలాల కింద చిక్కుకుపోయారు.ఇది గమనించిన స్థానిక జనం హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలెట్టారు. ఇక, సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ సిబ్బంది, సైనికులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 7 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గ్యాస్ కట్టర్ల సాయంతో వేర్‌హౌస్ బీమ్‌లను కట్ చేసి మిగిలిన వారిని బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

## వానాకాలం రైతు బంధు వేస్తామని రేవంత్ మళ్లీ కొత్త డ్రామా : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

హైదరాబాద్ : బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారంపై విరుచుకుపడ్డారు. రైతు బంధు విషయంలో మరోసారి మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వానా కాలం రైతుబంధు వేస్తామని కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. యాసంగి మీ తాత ఇస్తాడా? అంటూ చురకలు అంటించారు.కేసీఆర్ హయాంలో ఇచ్చిన రైతు బంధును సక్కగా ఇచ్చినా కూడా రూ.30 వేల కోట్లు ఇంకా తెలంగాణ రైతులకి బాకీ ఉన్నావని విమర్శించారు. తెలంగాణ రైతులు రేవంత్ రెడ్డి మోసాలను గమనించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సర్ కార్యక్రమం ముగిసిన తరువాత ఎన్నికలకు వెళ్లనున్న దృష్ట్యా వానాకాలం రైతు బంధు వేస్తామని నాటకాలాడుతున్నారని, వానాకాలం, యాసంగి కాలం ఇవ్వాల్సిన బాకీని ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

## భారీగా తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు




ముంబై, జూన్ 24,(న్యూస్ పల్స్)ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం యావత్ ప్రపంచాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేసింది. చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూతపడడంతో ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల పైకి చేరి, ఇంధన, వాణిజ్య సంక్షోభం తలెత్తేలా కనిపించింది. కానీ తాజాగా అమెరికా- ఇరాన్ మధ్య జరిగిన శాంతి ఒప్పందంతో చమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు వి77.39 డాలర్లు వద్ద ట్రేడ్ అవుతుంటే.. డబ్ల్యూటీఐ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు వి73.57 వద్ద ట్రేడ్ అవుతోంది.అయితే ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడంతో, ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలు అవసరానికి మించి పెరిగిపోతాయని మార్కెట్లు అంచనా వేస్తున్నాయి. రాబోయే రెండేళ్లలో ప్రపంచ చమురు సరఫరా, డిమాండ్ కంటే చాలా వేగంగా పెరుగుతుందని, తద్వారా 2027 నాటికి చమురు మిగులు ఏర్పడుతుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ పేర్కొంది. పశ్చిమ ఆసియాలో జరిగిన యుద్ధం కారణంగా రోజుకు 14 మిలియన్ బ్యారెళ్ల (ఎజూట) చమురు ఉత్పత్తి నిలిచిపోయిందని ఎఇం అంచనా వేసింది.క్రిస్టల్ ఎనర్జీ గ్లోబల్ అడ్వైజర్ క్రిస్టాఫ్ రూహ్లా అభిప్రాయం ప్రకారం.. 2027 నాటికి ప్రపంచ సరఫరా, డిమాండ్ కంటే రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 60 డాలర్ల కంటే కిందకు పడిపోయే అవకాశం ఉంది. దీని ప్రభావంతో భారత్‌లో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని గేట్‌వే హౌస్‌లో ఎనర్జీ, ఇన్వెస్ట్‌మెంట్ అండ్ కనెక్టివిటీ సీనియర్ ఫెలో అమిత్ భండారీ తెలిపారు. అయితే ఈ తగ్గదల అనేది తక్షణమే ఉండకోవచ్చని.. దానికి దాదాపు 5-6 నెలల సమయం పడుతుందన్నారు.అంతేకాదు రాబోయే రోజుల్లో ప్రపంచ ఇంధన మార్కెట్లలో భారీ మార్పులు రాబోతున్నాయని నిపుణులు అంటున్నారు. 2027 నాటికి ప్రపంచ చమురు సరఫరా రోజుకు సుమారు 8 మిలియన్ బ్యారెళ్లు పెరుగుతుందని, కానీ డిమాండ్ కేవలం 2 మిలియన్ బ్యారెళ్లు మాత్రమే ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీని వల్ల ప్రపంచ మార్కెట్‌లో భారీ ఎత్తున చమురు మిగులు ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇది ప్రపంచ దేశాలకు ఎంతగానో ఉపశమనాన్ని కలిగిస్తోందని.. ఇది ధరలను తగ్గించడమే కాకుండా.. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఏర్పడి కొరతను ఫుల్‌ఫిల్ చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు.అమెరికా-ఇరాన్ ఒప్పందం ఇలాగే కొనసాగితే గల్ఫ్ దేశాల నుండి చమురు ఎగుమతులు క్రమంగా పుంజుకుంటాయని ఎఇం భావిస్తోంది. శాశ్వత ఒప్పందం కుదిరి, ఇరాన్ ఎగుమతులపై ఆంక్షలు తొలగిపోతే, మరింత ముడి చమురు అంతర్జాతీయ మార్కెట్లలోకి వస్తుంది. ఇది సరఫరాను మరింత మెరుగుపరిచి, చమురు ధరలపై ఉన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావాన్ని తగ్గిస్తుందని పేర్కొంది

## కూరలకు గాయాలు...

హైదరాబాద్, జూన్ 24, (న్యూస్ పల్స్)ఎల్‌నినో ఎఫెక్ట్‌తో తెలంగాణలో కూరగాయల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా జూన్ నెలలో కురవాల్సిన వర్షాలు ఈసారి జాడ లేకపోవడంతో కూరగాయల సాగు తీవ్రంగా దెబ్బతింటోంది. నీటి కొరత, పెరిగిన సాగు ఖర్చులు, తగ్గిన దిగుబడి అంతా కలిపి కూరగాయల భోజనం చేయాలంటే సామాన్యుడి జేబు ఖాళీ అవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలో కూరగాయల దిగుబడి గణనీయంగా పడిపోయింది. చిక్కుడు, టమాటా, బీన్స్, క్యాబేజీ లాంటి కూరగాయల ఉత్పత్తి తగ్గిపోయింది. వర్షాభావంతో చిక్కుడు పంటలు ఎండిపోతుండగా, టమాటా దిగుబడి కూడా పూర్తిగా పడిపోయింది. మొన్నటి వరకు హోల్‌సేల్ మార్కెట్‌లో 50 నుంచి 60 రూపాయల మధ్య ఉన్న టమాటా, ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి వస్తే తప్ప హైదరాబాద్ మార్కెట్‌లో దొరకని పరిస్థితి ఏర్పడింది. బీన్స్ రైతు బజార్లోనే కిలో 100 రూపాయలు ఉండగా, రిటైల్ మార్కెట్‌లో 150 నుంచి 180 రూపాయల వరకు అమ్ముడవుతోంది. చిక్కుడుకాయ కూడా రైతు బజార్లో 70 నుంచి 80 రూపాయలు ఉండగా, బయట మార్కెట్‌లో 150 రూపాయల వరకూ పలుకుతోంది.రైతు బజార్లలో సరుకు లేకపోవడంతో మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి అవుతున్నాయి. బోర్ నీళ్లనే వర్షం మాదిరిగా స్ప్రే చేస్తూ పంటలను బతికించే ప్రయత్నం చేస్తున్నామని రైతులు చెబుతున్నారు.ఎల్‌నినో పరిస్థితులు వస్తాయని ఆరు నెలల కిందటే హెచ్చరికలు వచ్చాయని, అందుకే పంటల మార్పిడిపై దృష్టి పెట్టామని రైతులు చెబుతున్నారు. వేసిన పంటలు కూడా మొలకెత్తే పరిస్థితి లేదంటున్నారు.ఒకప్పుడు తెలంగాణలో 5 లక్షల 52,000 ఎకరాల్లో పండిన కూరగాయలు 2025 సంవత్సరానికి 50,000 ఎకరాలకు పడిపోయింది. హైదరాబాద్ చుట్టుపక్కల గ్రామాలు ఒకప్పుడు హార్టికల్చర్‌కు కేంద్రంగా ఉండేవి. కానీ రియల్ ఎస్టేట్ విస్తరణతో కూరగాయల సాగు క్రమంగా తగ్గిపోయిందని రైతు కమిషన్ సభ్యులు చెబుతున్నారు..ప్రభుత్వం కూడా కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు ప్రారంభించిందని అంటున్నారు. యాచారం మండలంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కూరగాయల సాగు విస్తీర్ణం మూడు రెట్లు పెరిగినట్లు రైతు కమిషన్ మెంబర్లు చెబుతున్నారు.ఎల్‌నినో పరిస్థితులతో.. దిగుబడి తగ్గడంతో పాటు.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూరగాయల దిగుమతులు తగ్గి.. కొరత తీవ్రమయ్యే అవకాశాలున్నాయి. రాబోయే రెండు మూడు నెలల్లో కూరగాయల ధరలు మరింత భగ్గుమనే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# షాద్‌నగర్ నియోజకవర్గానికి 27 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు

**ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.5.40 కోట్లతో నిర్మాణాలకు పరిపాలన అనుమతి**
**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి**
**ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున వ్యయం 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ పనులు ప్రారంభం**
**రూ.2కోట్లతో సీసీ రోడ్ల మంజూరు సర్పంచులు బాధ్యతాయుతంగా పనులు చేపట్టండి**
**షాద్‌నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ స్పష్టీకరణ**

రంగారెడ్డి ,షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో 27 కొత్త గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పరిపాలన అనుమతి మంజూరు చేశారనీ షాద్‌నగర్ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ “వీర్లపల్లి శంకర్” వెల్లడించారు. బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద ఈ పనులు చేపట్టనున్నట్టు ఆయన వెల్లడించారు.జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ సమర్పించిన సాధ్యాసాధ్యాల నివేదిక, అంచనా వ్యయాల ఆధారంగా మొత్తం రూ.5.40 కోట్ల వ్యయంతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఈ నిర్మాణాలు చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ చేశారనీ ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.



గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ వార్షిక మాస్టర్ సర్క్యులర్ 2024-25 ప్రకారం అనుమతించదగిన పనిగా పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధుల మేరకు దశలవారీగా పనులు చేపట్టనున్నారు. మొదటి విడతలో చౌదర్‌గూడ మండలంలోని చౌదర్‌గూడ, పెద్దాపూర్ గ్రామాలు, ఫరూఖ్‌నగర్ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి తలా రూ.20 లక్షల చొప్పున అంచనా వ్యయాన్ని ఆమోదించారు.ఈ నిర్ణయంతో గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడంతో పాటు గ్రామీణ పరిపాలన మరింత బలోపేతం కానుందని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి పరిపాలన అంశాలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామపంచాయతీల మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిందని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. ఫరూక్ నగర్ మండలంలో దొంతికుంట తండా, కిరాయి గుట్ట తండా, ముందూరి రాయి, నేరెళ్ల చెరువు, పీర్లగూడ, పులిచెర్లకుంట, రామేశ్వరం, రంగంపల్లి, శేరిగూడ, వెంకన్నగూడ తాండ, అయ్యవారిపల్లి, చౌదర్‌గూడ మండలంలో చౌదర్‌గూడ, పీర్జాపూర్, కేశంపేట్ మండలంఅల్వాల్, దత్తాయిపల్లికేశంపేట్, సంతాపూర్‌తుర్పుగడ్డ, దేవునిగూడకొందుర్గు మండలంలో చెర్కుపల్లి, ముట్పూర్,అయోధ్యపూర్ (టి), శ్రీరంగాపూర్, తంగెళ్లపల్లి,కొత్తూరు మండలంలో కోడిచెర్ల తండా, వైఎం తండానందిగామ మండలంతాళ్ళ గూడ ఈ గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనా సేవలు మరింత మెరుగుపడటంతో పాటు, ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రానున్నాయనీ, స్థానిక సంస్థల బలోపేతానికి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఈ భవనాలు దోహదపడనున్నాయని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో మరో రెండు కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్ల పనులు త్వరలో చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు నిధుల వినియోగం భవనాల నిర్మాణం తదితరు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తయ్యే వరకు జాగ్రత్తగా మసులుకోవాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు.. ఐఖ

## బరి తెగిస్తున్న మైనింగ్ మాఫియా

కరీంనగర్, జూన్ 24, (న్యూస్ పల్స్)తెలంగాణలో మైనింగ్, రవాణా మాఫియా ఏ స్థాయికి తెగబడిందో అద్దం పట్టేలా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అత్యంత దారుణమైన ఘోరం చోటుచేసుకుంది. జిల్లా రవాణా అధికారి ఎం. వెంకన్న సోమవారం తెల్లవారుజామున చేల్పూర్ పరిసరాల్లో విధి నిర్వహణలో ఉండగా, బొగ్గు లోడ్‌తో వేగంగా దూసుకొచ్చిన ఒక లారీ ఆయనపై నుంచి దూసుకెళ్లింది. ఆర్‌టీఓ ఆఫీస్ సమీపంలో అక్రమ రవాణా, ఓవర్‌లోడింగ్ తనిఖీలు చేస్తున్న క్రమంలోనే ఈ ప్రమాదం జరగడం, ఘటనా స్థలంలోనే ఆయన ప్రాణాలు కోల్పోవడం రవాణా శాఖతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అందర్నీ షాక్‌కు గురి చేసింది. అయితే, ఇది కేవలం యాదృచ్ఛికంగా జరిగిన ప్రమాదమా? లేక కావాలనే జరిపిన హత్యా అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటన వెనుక బొగ్గు అక్రమ రవాణా మాఫియా హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. భూపాలపల్లి ప్రాంతంలో ఓవర్‌లోడింగ్ లారీలపై గత కొంతకాలంగా రవాణా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. డీటీఓ వెంకన్న లారీలను ఆపేందుకు ప్రయత్నించినప్పుడు, డ్రైవర్ లారీని ఆపకుండా నేరుగా ఆయనపైకే పోనిచ్చాడని ప్రత్యక్ష సాక్షుల సమాచారం. సాధారణంగా అధికారులు తనిఖీలు చేస్తున్నప్పుడు వాహనాలను నెమ్మదించాల్సింది పోయి, ఏకంగా ఒక జిల్లా స్థాయి అధికారిని తొక్కుకుంటూ వెళ్లడం వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందనే అనుమానాలకు బలం చేకూరుస్తోంది. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి తమ దందా సాగించుకోవాలనే ప్లాన్‌లో భాగమేనా అనే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘోర ఉదంతాన్ని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. డీటీఓ వెంకన్న మృతిపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని రవాణా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్‌ను ప్రత్యేక విచారణ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రమాదం జరిగిన తీరు, లారీ ఎక్కడి నుంచి వస్తోంది, ఎవరికి చెందింది, డ్రైవర్ వెనుక ఎవరైనా ఉన్నారా? అనే పూర్తి వివరాలపై ఆయన క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు.రహదారులపై అర్ధరాత్రి, తెల్లవారుజామున తనిఖీలు నిర్వహించే ఫీల్డ్ అధికారుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందనే ఆవేదన సిబ్బందిలో వ్యక్తమవుతోంది. విచారణ అధికారి ఇచ్చే నివేదిక ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ పనుల్లో ఉండే అధికారుల రక్షణ కోసం ప్రభుత్వం సరికొత్త భద్రతా ప్రోటోకాల్స్‌ను తీసుకురానుంది. రాత్రి వేళల్లో తనిఖీలు చేసేటప్పుడు ఎలాంటి రక్షణ పరికరాలు వాడాలి, ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, పోలీసు బందోబస్తు ఎలా ఉండాలనే అంశాలపై ఒక ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ( ను ఖరారు చేయనున్నారు. నిజాయితీగా పనిచేసే ఒక ఉన్నతాధికారి విధి నిర్వహణలోనే ప్రాణాలు కోల్పోవడం వ్యవస్థను ఆలోచింపజేస్తోంది. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తేనే అసలు నిజాలు బయటకు రానున్నాయి.

# కాక్రోచ్ పార్టీకి కోట్ల నిధులెలా వస్తున్నాయి...




హైదరాబాద్, జూన్ 24, (న్యూస్ పల్స్)పగలేమో నిరసనలు చేస్తున్నారు. రాత్రి ఏమో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ప్రతి ప్రాంతంలోనూ నిరసన చేపట్టే ముందు హంగామా చేస్తున్నారు. ఇండిపెండెంట్ ఉద్యమాలు అని చెబుతూనే.. లగ్జరీ లెవెల్ లో నిరసనలు చేపడుతున్నారు. వాస్తవానికి ఇదంతా ఎలా జరుగుతోంది.. ఈ ఖర్చు మొత్తం ఎవరి భరిస్తున్నారు.. అభిజిత్ ఒక పిలుపు ఇవ్వగానే ఒక వర్గానికి సంబంధించిన మేధావులు ఎందుకు వస్తున్నారు.. వారంతా ఏం చేస్తున్నారు.. దీనిని ఎవరు నడిపిస్తున్నారు.. ఇప్పుడు ఇవే ప్రశ్నలు కొంతమంది పాత్రికేయులకు కలిగాయి. వారు ఇన్వెస్టిగేషన్ జర్నలిజం చేస్తే దారుణమైన నిజాలు వెలుగు చూశాయి.అప్పట్లో రైతు చట్టాలను కేంద్రం తీసుకొచ్చినప్పుడు టూల్ కిట్ ఉద్యమం జరిగింది. ఈ ఉద్యమానికి మనదేశంలో చాలామంది సపోర్ట్ చేశారు. అందులో కమ్యూనిస్టు పార్టీలకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ఆకస్మాత్తుగా ఖలిస్తాన్ నినాదం పుట్టింది. ఆ తర్వాత ఢిల్లీలో ఎర్రకోట మీద జాతీయ జెండాకు బదులుగా వేర్పాటు వాదులు తమ జెండాను ఎగరవేశారు. దీంతో వారి ఎజెండా క్లియర్గా కనిపించింది.ఇప్పుడు కాక్రోచ్ జనతా పార్టీ విషయంలో కూడా కొంతమంది పాత్రికేయులు లోతుగా దర్యాప్తు చేస్తే అసలు విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇదంతా కూడా కార్పొరేట్ టూల్ కిట్ మాదిరిగానే ఉంది.. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ వెబ్సైట్.. ఇతర సోషల్ మీడియా ఖాతాలు పనిచేయడం లేదు. ఆయనప్పటికీ వాటి సంబంధించిన డిజిటల్ వ్యవహారాలలో ఫుట్ ప్రింట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేసి కనిపిస్తున్నాయి.. పైగా నిరసనలు చేపడుతున్నప్పుడు దేశవ్యాప్తంగా నీట్ పరీక్షకు దరఖాస్తు చేసిన వారందరికీ సందేశాలు వెళుతున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ చేపడుతున్న నిరసనలో పాల్గొనాలని పిలుపులు వెళ్తున్నాయి. లక్షల మంది విద్యార్థులకు అలా సందేశాలు వెళ్లడం వెనుక ఎగ్జామ్ జీట్ ఆప్స్ వాడుతున్నట్టు తెలుస్తోంది. డేటా హార్వెస్టింగ్ కూడా చేపడుతున్నట్టు సమాచారం. ఇదంతా అంతా సులువైన వ్యవహారం కాదు. దీని వెనుక పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలు.. పేరుపొందిన హ్యాకర్లు పనిచేస్తూ ఉంటారు. బొద్దింకల ఉద్యమానికి వీరంతా ఎందుకు సపోర్ట్ చేస్తున్నట్టు.. ఎన్ని కోట్ల ఖర్చు ఎందుకు పెడుతున్నట్టు.. అదే ఆందోళన కలిగిస్తోంది.పైగా కాక్రోచ్ జనతా పార్టీకి అనుబంధంగా ఉన్న కొన్ని వెబ్సైట్లో సోలానా బిట్ కాయిన్ గేట్ వే లు కనిపిస్తున్నాయి. ఇవి మనీలాండరింగ్ వ్యవహారాలలో కీలకంగా ఉంటాయి. ఎందుకంటే వీటి ద్వారా సులభంగా నల్లధనాన్ని తెల్లగా మార్చవచ్చు. మనదేశంలో ప్రభుత్వ బ్యాంకుల సర్వర్లు ఒప్పుకోనప్పటికీ.. ఎప్పటికప్పుడు హ్యాకర్లు డొమైన్ లు మార్చుతున్నారు. ఇలా వందల కోట్ల డబ్బు ఖర్చు పెట్టడం.. తెర వెనుక కార్పొరేట్ వ్యక్తులు ఉండడం.. ఈ ఉద్యమంలో కొంతమందిని భాగస్వాములు చేయడం చూస్తుంటే దేశాన్ని అస్థిరపరిచే కుట్ర పన్నినట్టు తెలుస్తోంది..నీట్ పరీక్ష నిర్వహణ దారుణంగా ఉన్న విషయం తెలిసిందే. ఇందులో చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న విషయం కూడా తెలిసిందే. ఈ వ్యవహారంలో దోషులను వదిలిపెట్టకూడదు. వారిపై చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, నీట్ లో లోపాలను సాకుగా చూపించి కొంతమంది కృత్రిమ ఉద్యమాలు సృష్టించి.. దేశంలో అస్థిరత సృష్టించే పనులు చేపడితే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదు. ఎందుకంటే ఈ దేశం అందరిది. ఈ దేశంలో ఏవైనా దారుణాలు జరిగితే బాధపడేది కూడా అందరే.

# భోపాల్ ఎఫెక్ట్...

### ప్రక్షాళనకు సిద్ధమైన ఏఐసీసీ

హైదరాబాద్, జూన్ 24, (న్యూస్ పల్స్)మధ్యప్రదేశ్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ అనూహ్యంగా తిరస్కరణకు గురికావడం.. ఇప్పుడు జాతీయ రాజకీయాలతో పాటు తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపుతోంది. హైదరాబాద్ కోర్టులో ఉన్న ఒక పాత కేసుకు సంబంధించిన సమాచారాన్ని నామినేషన్ అఫిడవిట్‌లో దాచారనే నెపంతో ఆమె ఫామ్‌ను తిరస్కరించడం, దీనిపై సుప్రీంకోర్టు కూడా జోక్యానికి నిరాకరించడం కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద షాక్. అయితే, మధ్యప్రదేశ్‌లో జరిగిన ఈ పొలిటికల్ డ్రామా వెనుక.. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన కొందరు కోవర్టుల హస్తం ఉందనే సమాచారం వెలుగులోకి రావడం ఇప్పుడు రాహుల్ గాంధీ ఆగ్రహానికి కారణమైంది.రాహుల్ గాంధీ కోటరీలో అత్యంత నమ్మకస్తురాలైన మీనాక్షి నటరాజన్‌ను మధ్యప్రదేశ్ నుండి రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ హైకమాండ్ భావించింది. అయితే, ఆమె నామినేషన్‌పై బీజేపీ అభ్యర్థి మహేష్ కేవట్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. తెలంగాణలోని హైదరాబాద్ కోర్టులో ఉన్న ఒక ప్రైవేట్ కంప్లైంట్ వివరాలను అఫిడవిట్‌లో దాచారని రిటర్నింగ్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో జూన్ 9న ఆమె నామినేషన్ తిరస్కరణకు గురైంది. అయితే, అసలు మధ్యప్రదేశ్‌లో ఉన్న బీజేపీ నేతలకు.. తెలంగాణ కోర్టులో మీనాక్షి నటరాజన్‌పై ఆమె ఏఐసీసీ ఇన్‌చార్జ్‌గా ఉన్న కాలానికి సంబంధించి ఉన్న కేసు వివరాలు, నోటీసుల కాపీలు ఎలా దొరికాయనే దానిపై దర్యాప్తు చేయగా షాకింగ్ విషయాలు బయటపడ్డాయి.ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీజేపీ సీనియర్ మంత్రి కైలాష్ విజయవర్గీయ సైతం కాంగ్రెస్‌లోని అంతర్గత విభేదాల వల్లే తెలంగాణ నుండి సమాచారం లీక్ అయింది అని వ్యాఖ్యానించడం కాంగ్రెస్ అనుమానాలకు బలమిచ్చింది. మీనాక్షి నటరాజన్ తెలంగాణ ఇన్‌చార్జ్‌గా వచ్చిన తర్వాత పార్టీలోని కొందరు సీనియర్ల ఏకపక్ష నిర్ణయాలకు, గ్రూపు రాజకీయాలకు అడ్డుకట్ట వేశారు. ఈ క్రమంలో ఆమెపై కక్ష పెంచుకున్న తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన ఒక గ్రూపు.. ఆమెను రాజ్యసభకు వెళ్లకుండా దెబ్బతీయడానికి, హైదరాబాద్ కోర్టు డాక్యుమెంట్లను నేరుగా మధ్యప్రదేశ్ బీజేపీ నేతలకు చేరవేసి కోవర్టు రాజకీయం నడిపినట్లు ఏఐసీసీ వర్గాలు గుర్తించాయి.ఈ ద్రోహంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో.. ఏఐసీసీ తక్షణమే ఒక అంతర్గత విచారణ కమిటీని నియమించింది. సోషల్ మీడియా, అంతర్గత నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం.. ఈ కమిటీ ప్రాథమిక విచారణను పూర్తి చేసింది. తెలంగాణకు చెందిన ఒక కీలకమైన ఫస్ట్-టైమ్ ఎమ్మెల్యే ఈ డాక్యుమెంట్ల లీకేజీలో ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు కమిటీ నిర్ధారించినట్లు సమాచారం.

## సీఎస్ గా సంజయ్ జాజు...?

హైదరాబాద్ జూన్ 24, (న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న కె. రామకృష్ణారావు పదవీ కాలం నెలాఖరులో ముగుస్తుంది. కొత్త సీఎస్ ఎంపికపై గత కొన్ని రోజులుగా సచివాలయ వర్గాల్లో ఉత్కంఠ నడుస్తోంది. ఈ రేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత నమ్మకస్తుడిగా, ఐటీ, పురపాలక శాఖల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న జయేష్ రంజన్ పేరు బలంగా వినిపించినప్పటికీ.. అనూహ్యంగా సంజయ్ జాజు వైపే ప్రభుత్వం మొగ్గు చూపినట్లు తెలుస్తోంది దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు రావడం కేవలం లాంఛనమేనని తెలుస్తోంది.తెలంగాణ క్యాడర్‌కు చెందిన సంజయ్ జాజు 1992 బ్యాచ్‌కు చెందిన అత్యంత సీనియర్ ఐఏఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్ర సర్వీసుల్లో ఆయనకు ఉన్న అపారమైన పరిపాలనా అనుభవం ఈ కీలక పదవికి ఆయనను ఎంపిక చేయడానికి ప్రధాన కారణమైంది. గతంలో ఆయన కేంద్ర రక్షణ శాఖ అదనపు కార్యదర్శిగా, సమాచార-ప్రసార శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం కేంద్రంలో డెవలప్‌మెంట్ ఆఫ్ నార్త్ ఈస్టర్న్ రీజియన్ కార్యదర్శిగా దిల్లీలో డెప్యుటేషన్‌పై సేవలందిస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత సీనియర్ అయిన శశాంక్ గోయల్ మరికొద్ది నెలల్లో రిటైర్ కానుండటం, మరో సీనియర్ అరవింద్ కుమార్ సస్పెన్షన్‌లో ఉండటంతో.. క్లీన్ ఇమేజ్, అపార అనుభవం ఉన్న సంజయ్ జాజుకు లైన్ క్లియర్ అయింది.సీఎం రేవంత్ ను సంజయ్ జాజు ఢిల్లీలో కలిశారు. ఆయనను కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ చేస్తూ కేంద్రం కూడా ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఏపీలో ఐటీ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో.. ప్రజలకు ప్రభుత్వ సేవలను డిజిటల్ రూపంలో చేరువ చేసిన విప్లవాత్మక మీసేవ పోర్టల్‌ను డిజైన్ చేసి, విజయవంతంగా అమలు చేసింది సంజయ్ జాజునే . ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ జాతీయ ఈ-గవర్నెన్స్ గోల్డ్ అవార్డు కూడా దక్కింది

# బంగారు కొండలతో రూ.150 కోట్ల పైనే ఆదాయం

కర్నూలు, జూన్ 24, రాయలసీమ పసిడి సీమగా మారనుంది. కరవు సీమలో బంగారు పంటలు పండనున్నాయి. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలోని బంగారు గనులలో బంగారు ఉత్పత్తి ప్రారంభం కానుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బుధవారం రోజున జొన్నగిరి బంగారు ప్లాంట్ ప్రారంభం అయింది. ఈ ప్లాంట్ ద్వారా తొలి సంవత్సరం 400 కిలోలు, రెండో సంవత్సరం వేయి కేజీల బంగారం ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ తర్వాత ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏడాదికి 2 వేల కేజీలకు పెంచనున్నారు.కరవు సీమ రాయలసీమలో బంగారు పంటలు పండనున్నాయి. దేశంలోనే తొలి ప్రైవేట్ బంగారు గనిగా పేరొందిన.. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ బంగారం ఉత్పత్తికి సిద్ధమైంది. సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బుధవారం జొన్నగిరి బంగారు గనులు ప్రారంభం అయ్యాయి. కర్నూలు జిల్లా జొన్నగిరితో పాటుగా మరికొన్నిచోట్ల బంగారు నిక్షేపాలను గుర్తించిన నేపథ్యంలో రాబోయే రోజులలో దేశంలోనే అతిపెద్ద బంగారం సరఫరాదారుగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని అధికారుల అంచనా. ఇక జొన్నగిరిలో సుమారుగా 50 టన్నుల బంగారు నిక్షేపాలు ఉన్నట్లు ఏపీ గనుల శాఖ అంచనా వేస్తోంది. జొన్నగిరితో పాటుగా రామగిరి, జవ్వాకుల, చిగురుకుంట బిస్నాతం ప్రాంతాలలో బంగారు నిక్షేపాలను గుర్తించినట్లు ఏపీ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా చెప్తున్నారు.1500 ఎకరాల్లో జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ ..జొన్నగిరిలో 1500 ఎకరాలను బంగారు గనుల తవ్వకం కోసం పదేళ్ల కిందటే ఏపీ ప్రభుత్వం కేటాయించింది. అయితే కేటాయించిన భూమిలో ఇప్పటివరకు కేవలం 500 ఎకరాల పరిధిలో మాత్రమే బంగారం అన్వేషణ కోసం చర్యలు చేపట్టారు. ఈ 500 ఎకరాలలో 13 టన్నుల వరకు బంగారం ఉండే అవకాశం ఉందని అధికారుల అంచనా. మిగతా వేయి ఎకరాల్లో బంగారాన్ని అన్వేషించే పనులను తర్వాతి దశలో చేపట్టనున్నారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తి అయితే.. 1500 ఎకరాలలో నిక్షిప్తమైన 50 టన్నుల బంగారాన్ని వెలికి తీయనున్నారు.బంగారు గనుల తవ్వకానికి భారీ పెట్టుబడి, ప్రత్యేక నైపుణ్యం అవసరం ఉంటుంది. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ ద్వారా ప్రైవేట్ సంస్థలకు ఈ బాధ్యతలను అప్పగించింది. అలాగే గత కొన్నేళ్లుగా బంగారం వెలికితీతతో గణనీయమైన తగ్గుదల ఉన్నట్లు ముకేష్ కుమార్ మీనా చెప్తున్నారు. గతంలో ఒక టన్ను మట్టి నుంచి సుమారు మూడు గ్రాముల బంగారం లభించేదని.. ప్రస్తుతం ఆ రేటు టన్నుకు ఒక గ్రాముకు పడిపోయిందంటున్నారు.

ఒక టన్ను మట్టి నుంచి లభించే బంగారం పరిమాణం 0.8 గ్రాముల కంటే తక్కువకు పడిపోతే, మైనింగ్ కార్యకలాపాలు లాభదాయకం కాకుండా పోతాయని ముఖేష్ కుమార మీనా వివరించారు.ఇక జొన్నగిరి ప్రాజెక్టును జియోమైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించనుంది. ఇందుకోసం 405 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టింది. జొన్నగిరి మైన్ ద్వారా సుమారుగా 700 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. వీరిలో 80 శాతం మంది మన రాష్ట్రానికే చెందిన వారు ఉండనున్నారు. జొన్నగిరి బంగారు గనుల నుంచి 2026-27 ఆర్థిక సంవత్సరంలో 400 కేజీల బంగారాన్ని ఉత్పత్తి చేస్తారు. ఆ తర్వాతి ఏడాది ఉత్పత్తి సామర్థ్యాన్ని 1000 కేజీలకు పెంచుతారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని ఆ తర్వాతి దశలో 2 వేల కేజీలు ( 2 టన్నులు) పెంచాలని అధికారులు భావిస్తున్నారు.మరోవైపు జొన్నగిరిలో బంగారం ఉత్పత్తిపై ఏపీ ప్రభుత్వానికి నాలుగు శాతం రాయల్టీ లభిస్తుంది. ఈ లెక్కన మొదటి ఏడాదిలో 400 కేజీల బంగారాన్ని ఉత్పత్తి చేశారనుకుంటే.. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.57 కోట్లు రాయల్టీ రూపంలో లభిస్తుంది. అలాగే ఉత్పత్తి 900 కేజీల నుంచి వేయి కేజీల వరకూ ఉన్నప్పుడు రూ.144 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకూ ఏపీ ప్రభుత్వానికి ఆదాయం లభించనుంది. అలాగే స్థానిక యువతకు ఉద్యోగాలు లభిస్తాయి. లాజిస్టిక్స్, సేవల రంగంలోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

# పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేసిన వైసీపీ కాపు మిషన్



కాకినాడ జూన్ 24, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన మలుపు తిరుగుతున్నాయి. గత ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు వ్యూహాలపై తీవ్రంగా మేధోమథనం చేస్తోంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాలు, పాలనాపరమైన లోపాలపై పోరాటం కంటే.. వైసీపీ నాయకత్వం ప్రస్తుతం సామాజిక సమీకరణాల పునర్నిర్మాణంపైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల్లో తాము ఘోర పరాజయం పాలుకావడానికి, కూటమి చారిత్రాత్మక విజయం సాధించడానికి ప్రధాన కారణం.. కాపు సామాజికవర్గం ఒకేతాటిపైకి రావడమేనని వైసీపీ గట్టిగా నమ్ముతోంది. ఈ మార్పునకు సూత్రధారి పవన్ కల్యాణ్ అని డిసైడ్ అయిన జగన్ .. ఇప్పుడు పవన్ నుంచి కాపులను దూరం చేసే ఒక వ్యూహాత్మక మిషన్ ను తెరపైకి తెచ్చారు. పవన్ కల్యాణ్ ఎప్పటికీ తమ వైపు వచ్చే అవకాశం లేదని తేలిపోవడంతో.. ఆయనకున్న ప్రధాన ఓటు బ్యాంకు పునాదులను కదిలించడమే లక్ష్యంగా వైసీపీ ఒక సరికొత్త పొలిటికల్ గేమ్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా వైసీపీలోని కీలక కాపు నాయకులను రంగంలోకి దించారు. పవన్ కల్యాణ్ కేవలం చంద్రబాబు ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని, కాపు సామాజికవర్గానికి దక్కాల్సిన డిప్యూటీ సీఎం లేదా పవర్‌ను త్యాగం చేశారని ప్రచారం చేయడం ఈ మిషన్ ప్రధాన ఉద్దేశం. పవన్ పై కాపు యువతలో, ఆ సామాజికవర్గ పెద్దల్లో నమ్మకం తగ్గించడం ద్వారా వారిని జనసేన నుండి దూరం చేయవచ్చనేది వైసీపీ ఆలోచన.అయితే, ఇక్కడే వైసీపీ ఒక పెద్ద పొలిటికల్ లాజిక్‌ను మిస్ అవుతోంది. కాపు సామాజికవర్గం పవన్ కల్యాణ్ వైపు భారీగా నిలిచిన మాట వాస్తవమే అయినప్పటికీ.. పవన్ వెంట కేవలం ఒకే ఒక్క సామాజికవర్గం లేదు. ముఖ్యంగా ఏపీలోని యువత , కులాలకు అతీతంగా ఉన్న న్యూట్రల్ ఓటర్లు, మహిళల్లో పవన్ కల్యాణ్‌కు ఒక విలక్షణమైన క్రేజ్ ఉంది. కూటమి ప్రభుత్వంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, క్షేత్రస్థాయి పర్యటనలు అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నాయి. కాబట్టి పవన్‌ను కేవలం 'ఒక్క కులానికే' పరిమితం చేయాలని చూసే వ్యూహం క్షేత్రస్థాయిలో ఎంతవరకు సక్సెస్ అవుతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నే.వైసీపీ కాపు నేతలు చేసే విమర్శల వల్ల కాపు సామాజికవర్గంలో ఎంతమంది పవన్‌ను అనుమానిస్తారో చెప్పడం కష్టం. ఎందుకంటే గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కాపు సామాజికవర్గానికి మంచి ప్రాధాన్యత దక్కింది. పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా అత్యంత కీలకమైన శాఖలను నిర్వహిస్తున్నారు. ఇలాంటి సమయంలో వైసీపీ చేసే చంద్రబాబు చేతిలో కీలుబొమ్మ అనే విమర్శలు.. కాపు ఓటర్లలో సానుభూతిని పెంచి, పవన్‌కు మరింత దగ్గరయ్యేలా చేసే ప్రమాదం కూడా ఉంది.ఇక్కడ అసలైన ప్రశ్న ఏమిటంటే.. ఒకవేళ వైసీపీ వ్యూహం ఫలించి, జనసేన లేదా కాపుల్లో పవన్ పై నమ్మకం కాస్త తగ్గితే.. జగన్ నేరుగా గెలిచేస్తారా? అంటే రాజకీయ విశ్లేషకులు కాదనే సమాధానం చెబుతున్నారు. ఎందుకంటే ఏపీలో యాంటీ-వైసీపీ సెంటిమెంట్ కేవలం కాపులకే పరిమితం కాలేదు. బీసీలు, ఎస్సీలలోని కొన్ని ప్రధాన వర్గాలు కూడా గత ఎన్నికల్లో వైసీపీకి దూరమయ్యాయి. కేవలం ఒక సామాజికవర్గాన్ని టార్గెట్ చేయడం వల్ల పోయిన ఓటు బ్యాంకు తిరిగి రాదు. మిగిలిన వర్గాల్లో నమ్మకం కలిగించకుండా కేవలం కూటమిని విడదీయాలని చూడటం వల్ల ఆశించిన ఫలితం దక్కకపోవచ్చునని చెబుతున్నారు. వైసీపీ ప్రస్తుతం ప్రజా పోరాటాలు, ప్యాకేజీలు, అభివృద్ధి వంటి అంశాల కన్నా సోషల్ ఇంజనీరింగ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. కానీ ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడినప్పుడే దానికి మైలేజ్ వస్తుంది. కూటమి ప్రభుత్వంలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని ఎత్తిచూపడం మానేసి.. కేవలం జనసేన ఓటు బ్యాంకును చీల్చడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకుంటే.. అది న్యూట్రల్ ఓటర్లలో వైసీపీపై మరింత ప్రతికూలతను పెంచే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్‌ను ఒక సామాజికవర్గ నాయకుడిగా ఫ్రేమ్ చేయాలనేది వైసీపీ దీర్ఘకాలిక వ్యూహం. దీనికి పవన్ కల్యాణ్ తన డెలివరీ, అడ్మినిస్ట్రేటివ్ స్కిల్స్‌తో ఎలా కౌంటర్ ఇస్తారనే దానిపైనే ఏపీ భవిష్యత్తు రాజకీయాలు ఆధారపడి ఉంటాయి. కూటమి బలంగా ఉన్నంతవరకు ఈ సోషల్ ఇంజనీరింగ్ మైండ్ గేమ్స్ వర్కవుట్ కావడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పాలనపై పట్టు తప్పుతోందా...

విజయవాడ జూన్ 24, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈ దఫా ఎందుకో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పాలనను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వంపై పూర్తిగా గ్రిప్ కొరవడినట్లుంది. గతంలో ముఖ్యమంత్రిగా చూసిన చంద్రబాబుకు, నేటి చంద్రబాబుకు చాలా తేడా ఉంది. ఈ మాట పార్టీ నేతలే చెబుతున్నారు. జగన్ ను రాజకీయంగా బలహీనం చేయాలన్న ఆలోచన తప్ప పార్టీకి అండగా ఉన్న వారిని తమ వెంటనే ఉంచుకునే విషయంలో మాత్రం విఫలమవుతున్నారనిపిస్తుంది. అయితే చంద్రబాబు కు ఇది తెలియంది కాదు. వచ్చే ఎన్నికల్లో ఇటు పవన్ కల్యాణ్ మద్దతు, అటు బీజేపీ అండతో గెలుస్తామన్న ధీమాతోనే అలా వ్యవహరిస్తూ ఉండి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. విజయవాడ సాయికృష్ణ వ్యవహారాన్ని సరిగ్గా ప్రభుత్వం డీల్ చేయలేక పోయింది. అనవసర తల నొప్పిని కొని తెచ్చుకున్నట్లయింది. ఆదిలోనే చర్యలకు దిగి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సాయికృష్ణ వ్యవహారంలో ప్రధాన కారకులైన పోలీసులను సస్పెండ్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదు. అలాగే ఈ విషయంలో అసలు నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. చివరకు చంద్రబాబు రంగంలోకి దిగే వరకూ చర్యలు తీసుకోలేదు. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ వ్యవహారాన్ని లైట్ తీసుకున్నారు. చివరకు సిట్ ను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. సంఘటన తెలిసిన వెంటనే సమర్థుడయిన టీడీపీ నేతను ఆ కుటుంబం వద్దకు పంపి ఉంటే బాగుండేది. వంగవీటి రాధా కృష్ణ లాంటి నేతలయితే మరింత బాగుండేదన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతుంది. వంగవీటి రాధా వెళ్లి ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదంటున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ఓటు బ్యాంకు ఉన్న కాపు సామాజికవర్గంపై వైసీపీ కన్నేసిందని తెలుసు. పవన్ కల్యాణ్ నుంచి ఆ వర్గాన్ని వేరు చేసే యత్నం చేస్తుందని తెలుసు. కానీ ప్రభుత్వం, పార్టీ కానీ పెద్దగా పట్టించుకోకపోవడంతోనే ఈ సమస్య తీవ్రమయిందన్న అభిప్రాయం టీడీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. రెండేళ్లు పూర్తయింది. మూడేళు మరింత కూటమి ప్రభుత్వానికి కీలకం. కాపు,కమ్మ, బీసీ, మాదిగ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోకపోతే మాత్రం తీవ్ర నష్టం జరిగే అవకాశముంటుందన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచే వ్యక్తమవుతుంది. తస్మాత్ జాగ్రత్త.. అంటూ చెబుతున్నారు.

# ఆరు ఆలయాలకు శ్రీ వాణి నిధులు

విజయవాడ జూన్ 24,ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్టు నిధులను ఉపయోగించి ఆరు దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఇందులో ఏపీ నుంచి మూడు ఆలయాలు, తెలంగాణలోని మూడు ఆలయాలు ఉన్నాయి. ఆయా ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం శ్రీవాణి ట్రస్టు నిధుల కేటాయింపునకు సైతం ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. సిద్ధిపేట జిల్లాలోని దొమ్మాటలో ఉన్న మహాకాళేశ్వర ఆలయానికి అత్యధికంగా రూ.4.60 కోట్లు కేటాయించారు.శహిందూ దేవాలయాల అభివృద్ధి. హిందూ ధర్మపరిరక్షణ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు, శ్రీవాణి ట్రస్ట్ తీర్మానాల మేరకు తెలుగు రాష్ట్రాలలోని ఆరు దేవాలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆరు ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం శ్రీవాణి ట్రస్టు నిధులను ఖర్చుచేసేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.ఇక ఆ ఆరు దేవాలయాల విషయానికి వస్తే.. ఈ జాబితాలో ధర్మవరం సిద్ధయ్యగుట్టలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, అనకాపల్లి జిల్లా మునగపాకలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, కర్నూలు జిల్లాలోని హుస్సేనాపురం సుంకులమ్మ, మారెమ్మ ఆలయం, తెలంగాణకు సంబంధించి సికింద్రాబాద్ శ్రీగిరిలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, సిద్ధిపేట జిల్లాలోని దొమ్మాట మహాకాళేశ్వర ఆలయం, సంగారెడ్డి జిల్లా కించన్ పల్లి లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి.అలాగే ఏయే ఆలయాలకు ఎంత మొత్తం నిధులు కేటాయించాలనే దానికి కూడా ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలియజేసింది. ఈ ఆరు ఆలయాల్లో అత్యధికంగా దొమ్మాట శ్రీమహాకాళేశ్వర ఆలయం అభివృద్ధి కోసం 4 కోట్ల 60 లక్షలు శ్రీవాణి ట్రస్టు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతించింది. మునగపాక వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.1.75 కోట్లు, హుస్సేనాపురం సుంకులమ్మ, మారెమ్మ దేవాలయానికి రూ.1.10 కోట్లు, కించన్ పల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రూ.1.09 కోట్లు, శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.50లక్షలు, ధర్మవరం శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి రూ.50.85లక్షల చొప్పున కేటాయించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది.మరోవైపు శ్రీవాణి ట్రస్టు నిధులను కేవలం హిందూ దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. హిందూ ఆలయాలకు సంబంధించిన నిధులను వాటి పరిరక్షణకు మాత్రమే ఉపయోగిస్తామని ఆనం తేల్చిచెప్పారు. ఇదే సమయంలో షిరిడీ సాయిబాబా హిందూ ధర్మశాస్త్రాలలో లేరన్న దేవాదాయ శాఖ మంత్రి.. షిరిడీ సాయి ఆలయాలకు శ్రీవాణి ట్రస్టు నిధులను ఖర్చు చేసేది లేదనే క్లారిటీ పరోక్షంగా ఇచ్చారు.

# అవనిగడ్డలో మంత్రి లోకేష్ పర్యటన

అవనిగడ్డ ,మంత్రి నారా లోకేష్ అవనిగడ్డ నియోజకవర్గలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గోన్నారు. మంత్రి లోకేష్కు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కొక్కిలిగడ్డ నుంచి మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి మంత్రి చేరుకున్నారు. ఆలయం వద్ద దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు వేద ఆశీర్వచనాలతో స్వాగతం పలికారు. ఆలయం సమీపంలో గ్రామస్తులు, భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. "బాగున్నారా" అంటూ ప్రజలతో కరచాలనం చేసారు. స్వామివారి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందించి మంత్రిని సత్కరించారు. అనంతరం మోపిదేవిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులతో సమన్వయ సమావేశంలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్ తదితరులు దర్శనంలో పాల్గొన్నారు.

# ఎన్నాళ్లో వేచినన ఉదయం

### మూడో లైన్ కు ఓకే

గుంటూరు, జూన్ 24 గుంటూరు - బాపట్ల జిల్లాల సరిహద్దుల్లో ఉండే వేమూరు రైల్వేస్టేషన్‌కు మంచిరోజులు వచ్చాయి. రైల్వేస్టేషన్‌లో మూడో లూప్‌లైన్ నిర్మాణానికి రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకోసం రూ.20.58 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో మూడో లూప్‌లైన్ నిర్మాణంతో పాటుగా ప్లాట్ ఫారంల విస్తరణ, తాత్కాలిక నిల్వకేంద్రాలు, అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నిర్ణయంతో వేమూరు, తెనాలి ప్రాంత ప్రజలకు ఉపయోగం ఉంటుందని అధికారులు చెప్తున్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏపీలోని పలు రైల్వేస్టేషన్ల రూపురేఖలు మారిపోతున్నాయి. తాజాగా వేమూరు రైల్వేస్టేషన్ కు మంచి రోజులు వచ్చాయి. బాపట్ల-గుంటూరు జిల్లాల సరిహద్దులలో వేమూరు రైల్వేస్టేషన్ ఉంటుంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా రైళ్ల రద్దీ అధికంగా ఉంది. దీంతో గూడ్సు రైళ్లను ఆపేందుకు, సరుకు లోడింగ్ ప్రక్రియకు అంతరాయాలు కలుగుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారం చూపించేందుకు రైల్వేశాఖ వేమూరు రైల్వేస్టేషన్‌లో మూడో లూప్‌లైన్ నిర్మాణానికి ప్రతిపాదించింది. తాజాగా ఇందుకోసం రైల్వేశాఖ నిధులు కేటాయించింది. వేమూరు రైల్వేస్టేషన్‌లో లోడింగ్, అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు గానూ.. మూడో లూప్‌లైన్ నిర్మాణం కోసం రైల్వేశాఖ రూ.20.58 కోట్ల నిధులు కేటాయించింది.మూడో లూప్ లైన్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే వేమూరు రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలకు అడ్డంకులు ఉండవని అధికారులు చెప్తున్నారు. సరుకు రవాణా చేసే గూడ్స్ రైళ్లను లూప్‌లైన్‌లోకి మళ్లించి.. సరకు లోడింగ్, అన్‌లోడింగ్ చేయవచ్చని చెప్తున్నారు. దీంతో రైళ్ల రాకపోకల సమయం ఆదా కావటమే కాకుండా, సరకు రవాణా వేగం కూడా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ లూప్‌లైన్ నిర్మాణంతో ఇటు బాపట్ల, అటు గుంటూరు రెండు జిల్లాలకు కూడా ప్రయోజనం చేకూరనుంది. మూడో లూప్‌లైన్ నిర్మాణంతో ఈ ప్రాంత రైతులు తమ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో, వేగంగా రవాణా చేసేందుకు వీలు కలుగుతుంది.అలాగే ఇతర రాష్ట్రాల నుంచి కూడా పురుగుల మందులు, ఎరువులు, విత్తనాలు వంటి వాటిని వేగంగా దిగుమతి చేసుకోవడానికి కూడా అవకాశం ఉందని రైల్వే అధికారులు చెప్తున్నారు. రైల్వేశాఖ కేటాయించిన రూ.20.58 కోట్లతో మూడో లూప్‌లైన్ నిర్మాణం మాత్రమే కాకుండా.. గూడ్స్ రైళ్లు సులువుగా వచ్చి వెళ్లేలా ప్లాట్‌ఫారాల విస్తరణ కూడా చేపట్టనున్నారు. రైల్వేస్టేషన్ వద్ద అంతర్గత రోడ్ల నిర్మాణం.. తాత్కాలిక నిల్వ కేంద్రాలను సైతం అధికారులు ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా కేంద్ర రైల్వేశాఖ తీసుకున్న నిర్ణయంతో వేమూరు, తెనాలి ప్రాంతంలోని కార్మికులు, హమాలీలు, ఆటో, లారీ డ్రైవర్లకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని అధికారులు చెప్తున్నారు

# కుంగిపోతున్న ఊడల మర్రి..

ఒంగోలు, జూన్ 24, మార్కాపురం జిల్లా కనిగిరి దుర్గం దొరువుకు వందల ఏళ్ల చరిత్ర ఉంది. కనిగిర కేంద్రంగా కొండపై ఓ కోటను నిర్మించి ఇక్కడ నుంచే రాజులు పాలన కూడా చేశారు. ఆ కనిగిరి కొండ కింద ఉండే దొరువు గట్టుపై ఓ పెద్ద మర్రి చెట్టు చరిత్రకు ఆనవాళ్లుగా ఉంది. ఇప్పుడు ఆ చరిత్రను చెరిపేసే దుశ్చర్యలను కొందరు చేస్తున్నారు. వారం రోజుల కింద రెండు భారీ కొమ్మలు విరిగిపోగా.. తాజాగా మరో నాలుగు నేలవాలడం ప్రకృతి ప్రేమికులను కలవరపెడుతోంది.చారిత్రక ప్రదేశాలను కాపాడాల్సిన అవసరం చాలా ముఖ్యం. అవి కేవలం చరిత్రకు ఆనవాళ్లు మాత్రమే కాదు.. మన భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలు కూడా. పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుత మార్కాపురం జిల్లాలోని కీలక ప్రాంతమైన కనిగిరి కోట ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగింది. కనిగిరి కొండ కింద ఉండే దొరువు మార్కాపురం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో ఒకటి. అక్కడ ఉన్న ఊడల మర్రి ఎవరో దుండగులు నిప్పు పెట్టడం ఇప్పుడు కలకలం సృష్టించింది.కనిగిరి దుర్గం దొరువు దగ్గర ఉండే మర్రిచెట్టుతో ఆ ప్రాంత ప్రజలకు ఎన్నో జ్ఞాపకాలు. చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా అందరూ ఆ ఊడల మర్రి కింద కాసేపు సేద తీరుతారు. ఆ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు అదో తీపి గుర్తు. పిల్లలు కాసేపు అక్కడికి వచ్చి ఆటలాడుకుంటూ ఉంటారు. ప్రకృతి ప్రేమికులు, ఎవరైనా కొత్తగా వచ్చిన వాళ్లు ఆ ప్లేస్‌లో సెల్ఫీలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు.అలాంటి మహావృక్షానికి ఇప్పుడు పెద్ద ముప్పే వచ్చింది. వారం రోజుల కిందట రెండు భారీ కొమ్మలు విరిగిపోగా ఆదివారం రాత్రి మరో నాలుగు నేలవాలాయి. మర్రిచెట్టు మాను కూడా ఓ వైపు ఒరిగిపోయి కళా విహీనంగా మారిపోయింది. దాంతో పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యావరణ శాస్త్రవేత్తలతో పరిశీలించి చెట్టు సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.అయితే, కొందరు వ్యక్తులు కావాలనే చెట్టు తొర్రల్లో నిప్పు పెట్టడంతో పాటు.. చెట్టు మొదలులో యాసిడ్ వంటివి పోయడంతో కొమ్మలు పటుత్వం కోల్పోయి ఒక్కొక్కటిగా విరిగిపోతున్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ కొందరు వ్యక్తులు ఈ మర్రిచెట్టుకు దగ్గరలో ఉండే స్థలాన్ని ఆక్రమించేందుకు యంత్రాలతో చెట్టు కొమ్మలను నరికేశారని కూడా స్థానికులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఏదేమైనా ఇప్పటికైనా అధికారులు పూనుకుని ఈ చారిత్రక ఆనావళ్లకు రక్షణ కల్పించాలని స్థానికులు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

### భవిష్యత్ నీటి అవసరాల కోసం ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .

### నందిగామలో నూతన అపార్ట్మెంట్ వద్ద ఇంకుడు గుంతల ప్రారంభోత్సవం

### వాల్ పోస్టర్ ఆవిష్కరణ.

నందిగామ, భూగర్భ జలాల పరిరక్షణకు మరియు భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం అత్యంత అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.నందిగామ పట్టణం 12వ వార్డు కేవీఆర్ కాలేజ్ కాల్వకట్ట రోడ్డులో బుధవారం నిర్వహించిన ఇంకుడు గుంతల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అపార్ట్మెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించి, ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను వివరిస్తున్న వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలాల మట్టాలను పెంచవచ్చని తెలిపారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ కారణంగా భూగర్భ జలాల నిల్వలు తగ్గిపోతున్నాయని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రతి అపార్ట్మెంట్, ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థ మరియు గృహ సముదాయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఉప్పు తెల్లది కాదు నల్లది వాడండి.. నల్ల ఉప్పు అద్భుతాలు చూడండి!



మనం సాధారణంగా వంటలలో ఉప్పును వాడుతాం. అయితే చాలామంది వంటలు తెల్ల ఉప్పునే వాడుతారు. కానీ తెల్ల ఉప్పు కంటే నల్ల ఉప్పు వాడటం చాలా మంచిదని నల్ల ఉప్పుతో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు. అసలు నల్ల ఉప్పు, కాలా నమక్ తో ఉండేటువంటి ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం. నల్ల ఉప్పుతో ఆరోగ్యం నల్ల ఉప్పు ఆరోగ్యానికి చాలా మంచిది. ఆయుర్వేదంలో వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి నల్ల ఉప్పును ఉపయోగిస్తారు. భారతీయ వంటల్లో కూడా దీనికి ప్రత్యేకమైన స్థానం ఉంది. రుచిని పెంచడానికి శాకాహార వంటకాలలో ముఖ్యంగా దీనిని ఉపయోగిస్తారు. అటువంటి నల్ల ఉప్పు మన బరువు తగ్గడానికి చాలా ఉపయోగపడుతుంది. జీర్ణక్రియను మెరుగు పరచడంతో పాటు వెయిట్ లాస్ అవ్వడానికి నల్ల ఉప్పు దోహదం చేస్తుంది. నల్ల ఉప్పుతో ఈ అనారోగ్యాలకు చెక్ మన శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను నల్ల ఉప్పు నిర్వహిస్తుంది. దీనివల్ల కండరాల నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. గ్యాస్, కడుపుబ్బరం మరియు అజీర్ణ సమస్యలను తగ్గించడానికి నల్ల ఉప్పు దోహదం చేస్తుంది. శరీరంలో మలబద్ధకాన్ని తగ్గించి మోషన్ నార్మల్ గా అయ్యేలా చేస్తుంది. మన పేగు కదలికలను సులభతరం చేస్తుంది. నల్ల ఉప్పు జీర్ణ ఎంజైముల విడుదలను ప్రేరేపిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. వీరు నల్ల ఉప్పును ఎక్కువ వాడటం మంచిది కాదు నల్ల ఉప్పులో ఉండే ఖనిజాలు చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న నల్ల ఉప్పును అధిక రక్తపోటు, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వాడకుండా ఉంటేనే మంచిది. ఎందుకంటే నల్ల ఉప్పులో సోడియం శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిని ప్రతిరోజు నుండి పావు స్పూను నుండి అర టీ స్పూన్ల మధ్య తీసుకుంటే మంచిది. తెల్ల ఉప్పు కన్నా నల్ల ఉప్పు బెస్ట్ నల్ల ఉప్పును ఎక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది కాదని చెబుతారు. మనం సహజంగా ఉపయోగించే తెల్ల ఉప్పు కంటే, దీంట్లో మన ఆరోగ్యానికి దోహదం చేసే అనేక ఖనిజాలు ఉంటాయి. అందుకే నల్ల ఉప్పు తెల్ల ఉప్పు కంటే మంచిదని సిఫార్సు చేస్తారు.

# పచ్చి పల్లీలను తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!



చాలామంది పల్లీలను ఇష్టంగా తింటారు. కొందరు వేరు శనగ గింజలను ఉడకబెట్టుకుని తింటే, కొంతమంది వేయించుకొని తింటారు. మరికొంతమంది పచ్చివే ఇష్టంగా తింటారు. అసలు పచ్చి పల్లీలు తినడం మంచిదేనా? పల్లీలు తింటే ఏమవుతుంది? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. పచ్చి పల్లీల లో బోలెడు పోషకాలు ఉంటాయి. ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పల్లీలలో ముఖ్యంగా విటమిన్ ఈ ఉంటుంది. మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఫైబర్ , యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పచ్చి పల్లీలు తింటే ఈ లాభాలు పచ్చి పల్లీలను తినడం మంచిదే. పచ్చి పల్లీలను తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. పచ్చి పల్లీలను తినడం వల్ల ఇందులో ఉండే మోనోసాచురేటెడ్ ఫ్యాట్స్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచడానికి దోహదం చేస్తుంది. పచ్చి పల్లీలతో ఎముకల బలం పెరుగుతుంది. పల్లీలు మన ఎముకలను లోపల నుండి బలోపేతం చేస్తాయి. పల్లీలతో బరువుకు, ఏజింగ్ సమస్యలకు చెక్ పల్లీలలో ఉండే ఫైబర్ కారణంగా ఆకలి నియంత్రణలోకి వస్తుంది. ఫలితంగా మనం బరువును కూడా తగ్గవచ్చు. పల్లీలు వృద్ధాప్యం దరిచేరకుండా నిత్య యవ్వనం తో ఉండేలా చేస్తాయని కొంతమంది చెబుతారు. వయసు మీద పడ్డట్టు కనిపించకుండా, శరీరం పైన ముడతలు రాకుండా నున్నగా ఉంచేలా పల్లీలు చేస్తాయి. పల్లీలను పరిమిత మోతాదులో తింటే డయాబెటిస్ కంట్రోల్ లోకి వస్తుంది. ముఖ్యంగా ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడుతుంది. పల్లీలు ఎక్కువ తింటే అనవసరమైన రోగాలు అయితే పచ్చి పల్లీలను తినడం మంచిదే అయినప్పటికీ వీటిని ఎక్కువ మోతాదులో తినడం మాత్రం మంచిది కాదు . పచ్చి పల్లీలను అధికంగా తింటే అనవసరమైన ఇబ్బందులు వస్తాయి. పచ్చి పల్లీలను అధికంగా తినడం వల్ల బరువు పెరిగే సమస్య వస్తుంది. జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. పల్లీలు తింటే ఇలానే తినాలి అలర్జీలతో బాధపడేవారు పచ్చి వేరుశనగ గింజలను తినకుండా ఉంటేనే మంచిది. ఒకవేళ తినాలనుకుంటే నానబెట్టి లేదా ఉడికించి తింటే మంచిది. మొత్తం మీద పల్లీలను ఏ రూపంలో తీసుకున్నా ఆరోగ్యమే కాబట్టి నిరభ్యంతరంగా పల్లీలను తినవచ్చు. కాకుంటే పరిమిత మోతాదులో తినడమే ముఖ్యం. పరిమిత మోతాదులో తినకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది.

# రంగులు వద్దు.. జుట్టును నల్లబరిచే ఈ ఆయుర్వేదిక్ నూనె తయారు చేసుకుని వాడండి!

చాలామందికి చిన్న వయసులోనే జుట్టు తెల్ల పడిపోతుంది. ఇది ప్రస్తుత సమాజంలో అతిపెద్ద సమస్య. చిన్న పెద్ద తేడా లేకుండా జుట్టు తెల్లబడే సమస్యతో ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది. ఇక తెల్ల జుట్టు సమస్య వచ్చినవారు మార్కెట్లో దొరికిన రకరకాల రంగులను వినియోగిస్తూ జుట్టు రంగును మారుస్తున్నారు. అయితే జుట్టు రంగు మార్చడానికి మార్కెట్లో దొరికే కలర్స్ ఉపయోగించాల్సిన అవసరం లేదు. జుట్టు కోసం ఇంట్లోనే తయారు చేసుకునే ఆయిల్ ఇంట్లోనే ఒక ఆయుర్వేదిక్ ఆయిల్ తయారు చేసుకుని దానిని ఒక క్రమ పద్ధతిలో వాడితే మంచి రిజల్ట్స్ ఉంటుందని చెబుతున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. జుట్టు నల్లబడటానికి మనం ఇంట్లోనే కొన్ని వస్తువులతో ఆయిల్ ను తయారు చేసుకోవచ్చు. జుట్టును నల్లబరిచే ఆయిల్ తయారు చేసుకోవడానికి మనకు కరివేపాకు, ఎండిపోయిన ఉసిరికాయ ముక్కలు లేదా ఉసిరి పొడి, బృంగరాజ్, కొబ్బరి నూనె కావాలి. మరిన్ని కనుగొనండి సహజ ఆయిల్స్ నూనె ఆయుర్వేదిక్ హెయిర్ ట్రీట్మెంట్ సహజ హెయిర్ కలరింగ్ వీటితో జుట్టు నల్లబడే ఆయిల్ ముందుగా కొబ్బరి నూనెను తీసుకొని అందులో ఉసిరి పొడి, బృంగరాజ్ చూర్ణం, కరివేపాకు పొడి వేసి నూనెను బాగా మరిగించాలి. కరివేపాకు, బృంగరాజ్, ఉసిరి లోని జుట్టుకు మేలు చేసే మంచి గుణాలన్నీ నూనెలోకి దిగుతాయి. ఆ తర్వాత దీనిని వడపోసి బాటిల్లో స్టోర్ చేసుకోవాలి. ప్రతిరోజు రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు రాసుకుని, ఉదయాన తలస్నానం చేయాలి. ఇలా చేస్తే కుదుళ్ల నుండి జుట్టు నల్లబడుతుంది. నూనెలో ఇవి కూడా యాడ్ చెయ్యండి జుట్టుకు నూనెను అప్లై చేసుకునే ముందు కాస్త గోరువెచ్చగా చేసి అప్లై చేస్తే మరింత మెరుగైన ఫలితం ఉంటుంది. తెల్ల జుట్టుని నల్లగా మార్చడంలో ఉసిరి ఎంతో బాగా పనిచేస్తుంది. ఉసిరిలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు తగిన పోషణ ను ఇచ్చి జుట్టు రంగును పునరుద్ధరిస్తాయి. కరివేపాకులో మెలనిన్ ఉంటుంది. విటమిన్ బి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్ళు తెల్లబడకుండా కాపాడుతుంది. వీటితో తెల్ల జుట్టు నల్లగా కరివేపాకులో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండటం వల్ల జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. ఇక బృంగరాజ్ లో జుట్టుకు మేలు చేసే ఎన్నో ఆయుర్వేద గుణాలు ఉంటాయి. జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడానికి, చుండ్రును తగ్గించడానికి, తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి బృంగరాజ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ నూనె తయారు చేసుకుని వాడండి కొబ్బరి నూనెలో జుట్టుకు మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. కొబ్బరి నూనె జుట్టును హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, లారిక్ ఆమ్లం జుట్టుకు మేలు చేస్తాయి. ఇన్ని మంచి లక్షణాలు ఉన్న వీటితో తయారుచేసిన ఈ నూనె మీ తెల్ల జుట్టును నల్లబరచటమే కాకుండా, జుట్టు బాగా పెరగడానికి కూడా దోహదం చేస్తుంది.



# 'కిస్‌మిస్' ను మిస్ చేస్తున్నారా..? ఇలా తీసుకుంటే బోలెడు లాభాలు..!





ఇంట్లో సేమియా, పాయసం, పరమాన్నం.. ఇలా ఏం చేసినా అందులో కిస్‌మిస్(ఎండు ద్రాక్ష) ను వేయడం మనకు అలవాటుగా ఉంటుంది. అయితే వీటిని తింటే బరువు పెరుగుతామేమోనన్న భయంతో కొంతమంది ఉంటారు. అయితే ఇవి ఆరోగ్యానికి ఎంతో అవసరం అని వైద్యులు చెబుతున్నారు. ఎండుద్రాక్షలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయని అంటున్నారు. కిస్ మిస్ లో ఫైబర్, ప్రోటీన్లు, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్ వంటి పోషకాలు ఉంటాయి.. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. కిస్ మిస్ లో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండటం ద్వారా ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి అలాగే అనారోగ్యాలను నివారిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఎండు ద్రాక్షను నానబెట్టి తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిదని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కిస్ మిస్ సాధారణంగా తీపిగా ఉంటాయి. కాబట్టి వీటిని లడ్డూలు, పాయసం, స్వీట్స్ తయారీలో వాడతారు. అలాగే వీటిని రాత్రి నానబెట్టుకుని పరగడుపున తీసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్యులు వివరిస్తున్నారు. కిస్ మిస్ లో ఐరన్ శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల దీన్ని తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇక పొటాషియం, ఫైటో న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లూ ఎండ ద్రాక్షలో ఎక్కువగానే ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామాలు చేసే అలవాటు ఉన్న వారు కిస్‌మిస్ తీసుకుంటే అలసట రాదట. ఆకలిగా ఉన్నప్పుడు కిస్‌మిస్ తింటే తక్షణ శక్తిని పొందొచ్చని వైద్యులు వివరిస్తున్నారు.

# మటన్ పాయ సూప్.. తాగితే మామూలు శక్తి కాదు!

మటన్ తో చేసిన చాలా పదార్థాలు మన శరీరానికి బలాన్ని ఇస్తాయి. మటన్ తో చేసిన సూప్స్ అంతే బలాన్ని ఇస్తాయి. మొఘల్ కాలంలో వారు అధిక ప్రాధాన్యత ఇచ్చిన మటన్ మరాగ్ సూప్ ఎంతయితే మన శరీరానికి బలం ఇస్తుందో.. మటన్ పాయ సూప్ కూడా మన శరీరానికి బలాన్ని ఇస్తుంది. ఈరోజు మనం గొర్రె లేదా మేక ఎముకలతో తయారుచేసే మటన్ పాయ సూప్ గురించి తెలుసుకుందాం. మటన్ పాయా సూప్ లో ఫుల్ పోషకాలు మటన్ పాయ సూప్ యొక్క ఆరోగ్య ప్రయోజనాలను గురించి తెలుసుకుందాం. మటన్ పాయ సూప్ గొర్రె లేదా మేక కాళ్ల నుండి చేసే ఒక సాంప్రదాయమైన వంటకం. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో దీనిని చాలామంది ఇష్టపడతారు. మటన్ పాయ సూప్ లో ప్రోటీన్లు, కొల్లాజిన్, విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి, మరియు ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఏనుగంత బలం!" మటన్ పాయా సూప్ తో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఇది మనకు అనేక రకాలుగా ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. గొర్రె లేదా మేక కాళ్ళను అల్లం వెల్లుల్లి, పసుపు, ఉప్పు, కారం, గరం మసాలా వంటి వాటితో కలిపి మెత్తగా ఉడికించి ఈ సూప్ ను తయారు చేస్తారు. ఈ సూప్ మన కీళ్ల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సూప్ ని తీసుకోవడం వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది." మటన్ పాయా సూప్ మటన్ పాయ సూప్ తో మన చర్మ ఆరోగ్యం తో పాటు, జుట్టు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. దీనిలో కొల్లాజెన్ అధికంగా ఉండటం వల్ల ఇది మన స్కిన్ ముడతలు రాకుండా కాపాడుతుంది. చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. మన జుట్టును బలంగా చేస్తుంది. మటన్ పాయ సూప్ లో కీళ్ల ఆరోగ్యానికి మేలు చేసే కొల్లాజెన్ ఉంటుంది. దీంతో కీళ్ల నొప్పులు తగ్గడానికి ఇది దోహదం చేస్తుంది. మటన్ పాయా సూప్ తో ఈ లాభాలు  అయితే ఇది మీ కోసమే!" మటన్ పాయ సూప్ మన జీర్ణ ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. మన శరీరానికి శక్తిని అందించడమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బలహీనంగా ఉన్నవారు మటన్ పాయ సూప్ తాగితే వారి బలహీనత తగ్గుతుంది. శరీరానికి సత్వరం శక్తిని అందించి మన శరీరానికి కావలసిన పోషకాలను మటన్ పాయ సూప్ అందిస్తుంది. మటన్ పాయ సూప్ ఎముకలకు బలాన్ని ఇస్తుంది. గొప్ప గుణాలు ఉన్న మటన్ పాయ సూప్ టేస్ట్ చేయండి ముఖ్యంగా బోన్ ఫ్యాక్చర్ అయిన వారు ఈ సూప్ తాగితే త్వరగా కోలుకుంటారని చెబుతారు. అంతేకాదు దగ్గు, జలుబు వంటి సాధారణ అనారోగ్యాల నుండి కూడా ఇది ఉపశమనం కలిగిస్తుంది. శస్త్ర చికిత్సలు చేసిన వారికి కూడా ఈ మటన్ పాయ సూప్ చాలా హెల్దీ అని చెబుతారు. మరి ఇన్ని గొప్ప గుణాలున్న మటన్ పాయ సూప్ మర్చిపోకుండా తయారు చేసుకుని తాగేయండి.



# 'నాన్? స్టిక్' పాత్రలు వాడకంపై వైద్యులు ఏం చెబుతున్నారు..?

ప్రస్తుతం పతి ఇంట్లో నాన్ స్టిక్ వంట గిన్నెలు వాడుతున్నారు. నాన్ స్టిక్ లో కూరగాయలు మాడిపోవడం, రుచి తగ్గిపోవడం జరగదు. అలాగే ఈ పాత్రలు శుభ్రం చేసుకోవడానికి కూడా సులువుగా, సౌకర్యవంతంగా ఉంటాయి. అందుకే ఇటీవలి కాలంలో ప్రతి ఇంట్లో నాన్ స్టిక్ పాత్రలు వాడుతున్నారు. అయితే నాన్ స్టిక్ పాన్ లు వాడడం అంత మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. నాన్ స్టిక్ ప్యాన్ ల మీద పాలిటెట్రాఫ్లోరోఎథిలిన్  అనే పదార్థంతో పూత పూసి ఉంటుంది. ఆహారం అంటకుండా, వేడిని తట్టుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. అలాగే టెఫ్లాన్ నేరుగా క్యాన్సర్ కారకం కాదని నిపుణులు చెబుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల వద్ద ఈ ఖఈఇ పెర్ఫ్లో రోక్టానోయిక్ యాసిడ్ తో సహా విషపూరిత పొగలను విడుదల చేస్తుందని స్పష్టం చేస్తున్నారు. ఈ పొగలు "పాలిమర్ ఫ్యూమ్ ఫీవర్" అని పిలిచే ఫ్లూ లాంటి లక్షణాలకు దారితీయవచ్చని చెబుతున్నారు. మరిన్ని కనుగొనండి ఆరోగ్యం వీడియో వార్తా సేవలు జ్యోతిష్యం సేవ ప్రయాణ చిట్కాలు వ్యాపార వార్తా సేవలు ' టెఫ్లాన్?ఖఈూం వాడిన పాన్?లను ఉపయోగిస్తే లివర్, కిడ్నీ, టెస్టిస్ క్యాన్సర్లు, థైరాయిడ్ పనితీరు, పిల్లల్లో ఎదుగుదల వంటి వాటిపై ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాక పాన్ లపై కోటింగ్ ఆహారంలో కలిసి జీర్ణ సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.





# ఐసీసీ ర్యాంకింగ్స్: రెండో స్థానానికి దూసుకెళ్లిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్




ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ దుమ్మురేపాడు. అఫ్ఘానిస్థాన్‌తో ఇటీవల ముగిసిన మూడు మ్యాచుల వన్డే సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన గిల్ బ్యాటింగ్ విభాగంలో ఏకంగా మూడు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంకుకు చేరుకున్నాడు. ఈ సిరీస్‌లోని తొలి రెండు వన్డేల్లో గిల్ 84, 154 పరుగులతో వీరోచిత ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో ప్రస్తుతం నంబర్ 1 స్థానంలో ఉన్న న్యూజిలాండ్ స్టార్ డారిల్ మిచెల్ కంటే గిల్ కేవలం 24 రేటింగ్ పాయింట్ల వెనుకంజలో ఉన్నాడు. మరోవైపు, తొడకండరాల గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమైన విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి మూడో ర్యాంకుకు పడిపోగా.. రోహిత్ శర్మ నాలుగో స్థానంలోనే కొనసాగుతున్నాడు. టీమిండియా పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ 21 స్థానాలు దూసుకెళ్లి 43వ ర్యాంకు సాధించగా, శ్రేయస్ అయ్యర్ 14వ స్థానానికి చేరాడు. కేఎల్ రాహుల్ రెండు స్థానాలు కోల్పోయి 11వ స్థానానికి పరిమితమయ్యాడు. బౌలింగ్ విభాగంలోనూ టీమిండియా యువ బౌలర్లు సైతం సత్తాచాటారు. పేసర్ అర్ష్‌దీప్ సింగ్ 16 స్థానాలు మెరుగుపరుచుకుని 22వ ర్యాంకుకు చేరగా, ప్రసిద్ధ్ కృష్ణ ఏకంగా 34 స్థానాలు ఎగబాకి 58వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ 71వ స్థానంలో నిలిచాడు. మరోవైపు టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీ సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో 11 వికెట్లతో చెలరేగి కివీస్ 253 పరుగుల భారీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో హెన్రీ టెస్టుల్లో నంబర్ 1 బౌలర్‌గా అవతరించాడు. ప్రస్తుతం ఆయన టీమిండియా స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రాతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాడు. కివీస్ క్రికెట్ చరిత్రలో జాక్ కౌవీ, రిచర్డ్ హాడ్లీల తర్వాత 36 ఏళ్లకు టెస్టుల్లో నంబర్ వన్ ర్యాంకు సాధించిన మూడో ఫాస్ట్ బౌలర్‌గా 34 ఏళ్ల మ్యాట్ హెన్రీ అరుదైన ఘనత సాధించాడు.

# పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ ఇంట విషాదం



స్పోర్ట్స్ డెస్క్: పాకిస్థాన్ దిగ్గజ క్రికెటర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన పెద్దన్నయ్య షాహిద్ అక్తర్ కన్నుమూశారు. ఈ విషయాన్ని అక్తర్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. స్థానిక మీడియా కథనం ప్రకారం.. షాహిద్ అక్తర్ మంగళవారం అర్ధరాత్రి సమయంలోనే మృతి చెందినట్లు తెలుస్తోంది.'నా ప్రియమైన సోదరుడు షాహిద్ అక్తర్ అల్లా చెంతకు చేరారు. అతడి మృతిపై నేను ఎంతగానో విచారిస్తున్నాను' అంటూ అక్తర్ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. మరోవైపు పాకిస్థాన్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించాడు. హెచ్-8 స్మశానవాటికలో అంత్యక్రియల ప్రార్ధనలు జరుగుతాయని, షాహిద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించాలని అతడు ఫేస్‌బుక్ ద్వారా కోరాడు. అయితే షాహిద్ అక్తర్ మరణానికి గల కారణాలు మాత్రం ఇంకా వెల్లడి కాలేదు. దాదాపు ఐదేళ్ల క్రితం అంటే 2021లో అక్తర్ తన మాతృమూర్తి కోల్పోయాడు. ఆ సమయంలో అక్తర్‌కు షాహిద్ అక్తర్ అండగా ఉన్నాడు. ఇప్పుడు ఆ అన్నయ్యను కూడా కోల్పోవడంతో అక్తర్ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ వార్త తెలిసిన వెంటనే పలువురు మాజీ పాక్ క్రికెటర్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడా అభిమానులు సోషల్ మీడియా ద్వారా అక్తర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత అక్తర్ క్రీడా విశ్లేషకుడిగా రాణిస్తున్నాడు. ఇటీవల ముగిసిన 2026 టీ20 ప్రపంచకప్‌లో కూడా ఆయన పాక్ మీడియా ఛానళ్లలో నిపుణుడిగా వ్యవహరించాడు.

# స్టోక్స్‌తో విభేదాలు.. పుకార్లను కొట్టిపారేసిన మెక్‌కల్లమ్



: ఇంగ్లండ్ టెస్టు కెప్టెన్ బెన్ స్టోక్స్, హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ మధ్య విభేదాలు ఉన్నాయంటూ కొంతకాలంగా వార్తలు చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో తొలి టెస్టు అనంతరం ఓ రగ్బీ ప్లేయర్‌తో ఇంగ్లండ్ ఆటగాళ్లు వాగ్వాదానికి దిగిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనలో కూడా వీరిద్దరి పేర్లు ప్రస్తావనకు రావడంతో ఈ వివాదం మరింత ముదిరింది. అయితే ఈ అంశంపై తాజాగా మెక్‌కల్లమ్ స్పందించాడు. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశాడు. స్టోక్స్ తనకు మంచి మిత్రుడని వెల్లడించాడు. న్యూజిలాండ్‌తో మూడో టెస్టు నేపథ్యంలో మెక్‌కల్లమ్ మాట్లాడాడు.'కొంతకాలంగా మాపై వస్తున్న వార్తల గురించి స్టోక్స్‌ను అడిగాను. ఇదంతా ఎక్కడ మొదలైందో నీకేమైనా తెలుసా? అని ప్రశ్నించాను. స్టోక్స్ కూడా తనకు ఏమీ తెలియదని సమాధానమిచ్చాడు. నేను మాత్రం అతడిని మంచి స్నేహితుడిలాగే భావిస్తాను. కెప్టెన్‌గా స్టోక్స్, కోచ్‌గా నేను కలిసి.. ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ఇంగ్లండ్ క్రికెట్ ప్రయోజనాలే నాకు ముఖ్యం. మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు' అని మెక్‌కల్లమ్ స్పష్టం చేశాడు. 2022లో ఇంగ్లండ్ టెస్టు జట్టు కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన మెక్‌కల్లమ్.. స్టోక్స్‌తో కలిసి జట్టులో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాడు. దూకుడైన 'బజ్ బాల్' శైలిని ప్రవేశపెట్టి టెస్టు క్రికెట్‌లో ఇంగ్లండ్ ఆటతీరును పూర్తిగా మార్చేశాడు.

**మూడో టెస్టుకు స్టోక్స్ రీఎంట్రీ..**

నైట్‌క్లబ్ వివాదం నేపథ్యంలో కెప్టెన్ స్టోక్స్, పేసర్ అట్కిన్సన్‌లపై న్యూజిలాండ్‌తో రెండో టెస్టుకు వేటు పడిన సంగతి తెలిసిందే. విచారణ చేపట్టిన ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు.. వీరికి క్లీన్‌చీట్ ఇచ్చింది. దీంతో స్టోక్స్ మూడో టెస్టుకు అందుబాటులోకి వచ్చాడు. 1-1తో సమంగా ఉన్న సిరీస్‌లో.. నిర్ణయాత్మక మూడో టెస్టు గురువారం ప్రారంభం కానుంది. రెండో టెస్టులో ఘోర ఓటమిని చవి చూసిన ఇంగ్లండ్ సిరీస్ గెలవాలనే కసితో బరిలోకి దిగనుంది.


# టీమిండియా యువ హిట్టర్ వైభవ్‌పై కపిల్ ఆసక్తికర వ్యాఖ్యలు



స్పోర్ట్స్ డెస్క్: భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ప్రతిభపై లెజెండరీ క్రికెటర్ కపిల్ దేవ్ ప్రశంసల వర్షం కురిపించారు. అయితే, వైభవ్‌కు అసలైన సవాలు ముందుందని ఆయన అభిప్రాయపడ్డారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ 16 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసి సంచలనం సృష్టించాడు. దాదాపు 37 ఏళ్ల తర్వాత ఇప్పుడు సచిన్ కంటే తక్కువ వయసులోనే టీమిండియా తరపున ఆడేందుకు సిద్ధమయ్యాడు వైభవ్.

ఈ నేపథ్యంలో ఓ జాతీయ మీడియాతో కపిల్ దేవ్ మాట్లాడుతూ.. 'వైభవ్ అసాధారణ ప్రతిభ కలిగిన ఆటగాడు. ప్రస్తుతం అతడిది చాలా చిన్న వయసు. 20 నుంచి 22 ఏళ్ల వయసుకు చేరుకున్నాకే అతడి అసలైన ప్రతిభను మనం అంచనా వేయగలం. 20 ఏళ్ల తర్వాతనే అతడి ఆటను జడ్జ్ చేద్దాం. 16 ఏళ్ల వయసులో సచిన్ ఎలా ఉన్నాడో, వైభవ్ కూడా అలాగే కనిపిస్తున్నాడు. కానీ, సచిన్‌లా సుదీర్ఘ కాలం పాటు ఆడగలడా? అనేది కాలమే నిర్ణయించాలి. అతడు ప్రయాణించాల్సిన దూరం ఇంకా చాలా ఉంది' అని కపిల్ దేవ్ పేర్కొన్నారు. ఇటీవల శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లో తొలి నాలుగు మ్యాచుల్లో కాస్త ఫామ్ కోల్పోయిన వైభవ్.. ఫైనల్లో మాత్రం 94 పరుగుల సుడిగాలి ఇన్నింగ్స్‌తో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ 2026, ఇటీవల జరిగిన ట్రై సిరీస్ లో అద్భుత ప్రదర్శనతో ఐర్లాండ్, ఇంగ్లండ్ సిరీస్‌ల కోసం భారత టీ20 జట్టులో చోటు దక్కించుకున్నాడు. శుక్రవారం జరగబోయే మ్యాచ్‌తో వైభవ్ అరంగేట్రం చేసేందుకు రెడీ అయ్యాడు. ఈ సందర్భంగా వైభవ్‌తో పాటు భారత జట్టు మొత్తానికి కపిల్ దేవ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# ఆసియా క్రీడలు: నన్ను ఎందుకు తప్పించారో వివరణ ఇవ్వండి: మానికా బాత్రా



ఆసియా క్రీడల ఎంపికపై భారత టేబుల్ టెన్నిస్ స్టార్ ప్లేయర్ మానికా బాత్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. తనను జట్టు నుంచి తప్పించడానికి గల కారణాలపై స్పష్టమైన వివరణ ఇవ్వకపోతే చట్టపరంగా ముందుకెళ్తానని ఫెడరేషన్‌ను హెచ్చరించింది. ఈ విషయంలో ప్రధాని మోదీ, క్రీడాశాఖ మంత్రి మాన్‌సుఖ్ మాండవీయ జోక్యం చేసుకోవాలని మానికా మరోసారి కోరింది.'నేను జట్టులో చోటు ఇవ్వాలని కోరడం లేదు. మీ నిర్ణయాన్ని మార్చుకోవాలని కూడా అడగడం లేదు. కానీ నన్ను ఎందుకు ఆసియా క్రీడల నుంచి తప్పించాల్సి వచ్చిందో స్పష్టమైన వివరణ కావాలి. ఆసియా క్రీడలకు నేను ఎంపిక కాకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసింది. అయితే, నన్ను సెలక్ట్ చేయకపోవడానికిగల కారణాలను ఫెడరేషన్ తెలియజేయలేదు. ప్రస్తుత ప్రపంచ ర్యాంకింగ్స్ జాబితాలో నేను 51వ స్థానంలో ఉన్నాను. ర్యాంకింగ్స్ ప్రతి వారం మారుతుంటాయి. ఎంపిక సమయంలో ఏ కాలవ్యవధిని పరిగణనలోకి తీసుకున్నారు? టాప్-50లో ఉన్న ప్లేయర్ ఒకటి లేదా రెండు వారాల్లో 50 నుంచి 51వ స్థానానికి పడిపోతే.. ఆసియా క్రీడలకు అర్హత కోల్పోయినట్టేనా? వీటిపై ఫెడరేషన్ నాకు సమాధానం ఇచ్చి తీరాలి' అని మానికా ఆగ్రహం వ్యక్తం చేసింది.

**ఫెడరేషన్‌పై అనుమానాలు..**

'గత ఆసియా క్రీడల్లో మహిళల డబుల్స్ విభాగంలో భారత్‌కు చారిత్రాత్మక పతకం అందించిన ఐకా ముఖర్జీకి కూడా ఈసారి చోటు దక్కలేదు. ఇలాంటి విజయాలు సాధించిన ప్లేయర్లను జట్టులోకి తీసుకోకపోతే ఎంపిక ప్రమాణాలపై సహజంగానే ప్రశ్నలు తలెత్తుతాయి. టీటీఎఫ్ఐలో ప్లేయర్ల ఎంపిక నిర్ణయాలు తీసుకునేది ఎవరు? వారిలో ఎంతమంది అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు? ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్, ఆసియా గేమ్స్‌ల్లో ఎంతమంది పాల్గొన్నారు? నా ఎంపికపై కూడా ఓటింగ్ జరిగి ఉంటే అవి ప్రదర్శన ఆధారంగానే చేశారా? లేదా వ్యక్తిగత అభిప్రాయాల మేరకు నన్ను తప్పించారా?' అని మానికా బాత్రా ఫెడరేషన్‌ను ప్రశ్నించింది. కాగా జపాన్ వేదికగా సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు ఆసియా గేమ్స్ జరగనున్నాయి.

# ఫిఫా ప్రపంచ కప్: పోర్చుగల్ నాకౌట్‌కు చేరాలంటే..

: ఫిఫా ప్రపంచ కప్ 2026లో గ్రూప్-కే సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. కాంగో డీఆర్‌పై 1-0 తేడాతో విజయం సాధించిన కొలంబియా 6 పాయింట్లతో నాకౌట్‌కు చేరుకుంది. అయితే ఈ ఫలితం పోర్చుగల్ జట్టుపై ప్రభావం చూపింది. ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తోన్న పోర్చుగల్ జట్టు ఇంకా నాకౌట్ దశను ఖరారు చేసుకోలేదు. తొలి మ్యాచ్‌లో నిరాశపరిచిన రొనాల్డో.. ఉజ్బెకిస్థాన్‌పై చెలరేగి ఆడిన సంగతి తెలిసిందే. మరి పోర్చుగల్ జట్టు నాకౌట్ చేరాలంటే సమీకరణాలు ఎలా ఉన్నాయంటే..పోర్చుగల్ ప్రస్తుతం రెండు మ్యాచులు ఆడి 4 పాయింట్లతో గ్రూప్-కేలో రెండో స్థానంలో ఉంది. ఉజ్బెకిస్థాన్‌పై 5-0 తేడాతో ఘన విజయం సాధించినప్పటికీ.. అగ్రస్థానంలో ఉన్న కొలంబియాను అధిగమించాలంటే పోర్చుగల్ రానున్న మ్యాచుల్లో తప్పక గెలవాల్సిన పరిస్థితి. రొనాల్డో జట్టు తమ తదుపరి మ్యాచ్‌లో జూన్ 27న కొలంబియాతోనే తలపడనుంది.



ఈ ఉత్కంఠ పోరులో విజయం సాధించిన జట్టు అగ్రస్థానాన్ని కైవసం చేసుకోనుంది. ఇప్పటికే నాకౌట్‌కు అర్హత సాధించిన కొలంబియాను.. పోర్చుగల్ జట్టు ఓడించగలిగితే నాకౌట్‌కు చేరుకోవడంతో పాటు గ్రూప్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకోవచ్చు. దీంతో కొలంబియా-పోర్చుగల్ మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీంతో ఈ పోరు గ్రూప్ దశలోనే హైవోల్టేజ్ మ్యాచ్‌గా మారింది.

**డీఆర్ కాంగోకు అవకాశాలు..**

కొలంబియాపై డీఆర్ కాంగో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఆ జట్టుకు నాకౌట్ దశకు చేరుకునే అవకాశాలు ఉన్నాయి. ఉజ్బెకిస్థాన్‌తో జరిగే తన తదుపరి మ్యాచ్‌లో డీఆర్ కాంగో విజయం సాధించాలి. ఇక ఉజ్బెకిస్థాన్ పరిస్థితి కూడా అదే తరహాలో ఉంది. డీఆర్ కాంగోపై గెలిస్తేనే నాకౌట్ ఆశలు సజీవంగా ఉంటాయి. ఇప్పటికే నాకౌట్ చేరిన కొలంబియా.. ఇప్పుడు గ్రూప్ టాప్ కోసం పోర్చుగల్‌తో జరిగే కీలక పోరుకు సిద్ధమవుతోంది. రొనాల్డో జట్టు ఈ మ్యాచ్‌లో ఎలా ఆడనుందో? అని ఫుట్‌బాల్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# సినిమా

## మా ఇంటి బంగారం ఓపెనింగ్ కలెక్షన్స్ అదుర్స్




సమంత ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'మా ఇంటి బంగారం' థియేటర్లలో సాలిడ్ ఓపెనింగ్ సాధించింది. ట్రేడ్ వర్గాల ప్రకారం ఈ చిత్రం తొలిరోజు భారతదేశంలో రూ.5.35 కోట్ల నెట్ వసూళ్లను రాబట్టినట్లు తెలుస్తుంది. దీంతో ఇండియా గ్రాస్ కలెక్షన్ సుమారు రూ.6.20 కోట్లుగా నమోదుకాగా. దేశవ్యాప్తంగా 2,658 షోలలో ఈ సినిమా ప్రదర్శితమైంది. ఓవర్సీస్ మార్కెట్ నుంచి మరో రూ.4.50 కోట్ల గ్రాస్ రావడంతో తొలిరోజు వరల్డ్‌వైడ్ గ్రాస్ కలెక్షన్ రూ.10.70 కోట్లకు చేరింది. రిజియన్ వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపి రూ.4.75 కోట్ల గ్రాస్‌తో టాప్‌లో నిలిచాయి. కర్ణాటకలో రూ.90 లక్షలు, తమిళనాడులో రూ.38 లక్షల గ్రాస్ వసూళ్లు నమోదయ్యాయి. తెలుగు 2ఆ వెర్షన్‌కు ఆక్యుపెన్సీ రోజంతా పెరుగుతూ వచ్చింది. ఉదయం షోలకు 26.15 శాతం ఉన్న ఆక్యుపెన్సీ, రాత్రి షోలకు 51.38 శాతానికి చేరింది. ప్రీమియం తెలుగు ఇఖఎఖ ఫార్మాట్‌కు 96 శాతం ఓవరాల్ ఆక్యుపెన్సీ నమోదైంది. హైదరాబాద్‌లో దాదాపు హౌస్‌ఫుల్స్ పడగా, రాత్రి షోలకు 100 శాతం ఆక్యుపెన్సీ వచ్చింది. 'ఖుషి' 2023 తర్వాత సమంత తెలుగు సినిమాలో లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ఇదే కావడంతో ఈ సినిమాపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఆ అంచనాలను నిజం చేస్తూ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, మంజుష, శ్రీముఖి,శ్రీలక్ష్మి కీలక పాత్రల్లో నటించారు.

## సోషియో ఫాంటసీగా నాగబంధం

### ట్రైలర్‌ను విడుదల చేసిన చిత్ర బృందం

యువ నటుడు విరాట్ కర్ణ, గ్లామరస్ బ్యూటీ నభా నటేష్ జంటగా నటిస్తున్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం' ట్రైలర్‌ను చిత్ర బృందం ఘనంగా విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పిసిఎక్స్ థియేటర్‌లో యూనిట్ సభ్యుల సమక్షంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అభిషేక్ పిక్చర్స్, ఎన్ఐకే స్టూడియోస్ పతాకాలపై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు ఈ సినిమాతో దర్శకుడిగా మారారు. ట్రైలర్‌లో చూపించిన విజువల్ ఎఫెక్ట్స్ అన్నీ తెలుగు సాంకేతిక నిపుణులే రూపొందించడం విశేషం. పురాతన ఆలయాలు, గ్రాఫిక్స్ విజువల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మన పురాతన విష్ణు ఆలయాలు, వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలు, సనాతన ధర్మం మరియు చారిత్రక అంశాల నేపథ్యంలో మైథాలజీ అడ్వెంచర్ స్పెక్టకిల్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సినిమాలో విరాట్ కర్ణ శివ తరహా మాస్ లుక్‌లో కనిపించనుండగా, చాలా రోజుల తర్వాత నభా నటేష్ పవర్‌ఫుల్ పాత్రలో మెరవబోతోంది. వీరితో పాటు ఐశ్వర్యా మీనన్, జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జునైద్ కుమార్ మరియు అబీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు భారీ హైప్ తీసుకొచ్చింది. విజువల్‌గా, సాంకేతికంగా ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు గ్రాండ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని, ప్రతి రూపాయి తెరపై స్పష్టంగా కనిపిస్తుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు. మన పురాతన ఆలయాలు, వాటి వెనుక ఉన్న చరిత్రను తర్వాత తరాలకు తెలియజేసేలా ఈ సినిమా ఉంటుందని హీరో విరాట్ కర్ణ చెప్పారు. 'నాగబంధం' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు మలయాళం, తమిళం, హిందీ భాషల్లో జూలై 03న ప్రేక్షకుల ముందుకు రానుంది.




## కాక్‌టెయిల్2 కుటుంబ కథా చిత్రం




షాహిద్ కపూర్ హీరోగా రష్మిక, కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కాక్‌టెయిల్ 2' . ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీ తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ నేపథ్యంలో దీని సెన్సార్ సర్టిఫికెట్‌పై షాహిద్ కపూర్ మాట్లాడారు. ఇది కుటుంబకథా చిత్రమని దీనికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో అర్థం కాలేదని అన్నారు. సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించిన ఆయన దీని గురించి మాట్లాడారు. 'ఈ సినిమాలో అభ్యంతరకరమైన, అసభ్య సన్నివేశాలు ఏవీ లేవు. సినిమా మొత్తంలో అలాంటిది ఒక్క సీన్ కూడా ఉండదు. అలాంటి చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆలోచిస్తూనే ఉన్నాను. ఎంత ప్రయత్నం చేసినా నాకు అర్థం కావట్లేదు. ఇది ముగ్గురు వ్యక్తుల మధ్య జరిగే కథ. కుటుంబ సభ్యులందరితో కలిసి చూసే చిత్రం అని స్పష్టం చేశారు. ప్రేక్షకులు ఈ సినిమా చూసి థియేటర్ నుంచి నవ్వుతూ బయటకు వస్తారని ఆయన అన్నారు. హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా లెస్బియన్ లవ్‌స్టోరీ అంటూ జరిగిన ప్రచారాన్ని కూడా కృతిసనన్ తాజాగా ఖండించారు. ఈ చిత్రం ముగ్గురు ప్రధాన పాత్రల చుట్టూ తిరిగే ఓ ఎమోషనల్ డ్రామా అని చెప్పారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా తొలిరోజు రూ.13 కోట్లు వసూలుచేసినట్లు చిత్రబృందం తెలిపింది. ఈ వీకెండ్ కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.




## సమంత ప్రెగ్నెంట్.. బిడ్డను కనడంపై ఊహించని కామెంట్స్!




ప్రముఖ స్టార్ హీరోయిన్ సమంత చాలా కాలం తర్వాత మళ్లీ తెలుగులో మా ఇంటి బంగారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జూన్ 18వ తేదీన ఈ సినిమా ప్రీమియర్స్ పడగా.. జూన్ 19వ తేదీన థియేటర్లలో సందడి చేసింది.ఇందులో యాక్షన్ పర్ఫామెన్స్ తో అదరగొడుతూనే.. తెలుగింటి కోడలిగా ఆకట్టుకుంటూ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇకపోతే ఇదంతా బాగానే ఉన్నా ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ లో భాగంగా సరికొత్త లుక్కులో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా సమంత టీ షర్టు, జీన్స్ లో కనిపించగా.. అందులో ఆమె బేబీ బంప్ స్పష్టంగా కనిపిస్తోంది అంటూ ఒక వర్గం ఆడియన్స్ సోషల్ మీడియాలో తెగ రచ్చ చేస్తున్నారు. ఆమె లుక్ చూసి సమంత ప్రెగ్నెంట్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇలా సమంత ప్రెగ్నెంట్ అంటూ వార్తలు వస్తున్న వేళ గతంలో బిడ్డను కనడంపై ఆమె చేసిన కామెంట్లు ఇప్పుడు మళ్లీ వైరల్ గా మారుతున్నాయి. సమంత మాట్లాడుతూ.." నేను నా చిన్నతనంలో ఎన్నో కష్టాలు పడ్డాను. ముఖ్యంగా ఇలాంటి జీవితం గడిపిన ఎవరైనా సరే పిల్లలకు సౌకర్యవంతమైన జీవితాన్ని ఇవ్వాలనుకుంటారు. అందుకే నేను కూడా అలాగే ఆలోచించాను. బిడ్డ పుట్టాక కొన్నేళ్లపాటు ఆ బిడ్డను వదిలి ఎక్కడికీ వెళ్ళను. బాగా చూసుకుంటాను. బిడ్డ నా ప్రపంచంగా భావిస్తాను. వర్కింగ్ మదర్స్ అంటే నాకు ఎంతో గౌరవం" అంటూ సమంత తెలిపింది. మొత్తానికైతే ఒకవైపు సమంతా ప్రెగ్నెంట్ అంటూ వార్తలు వస్తున్న సమయంలో సమంత పాత కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మొత్తానికైతే నాటి విషయాలను బట్టి చూస్తే సమంత బిడ్డను కంటే మాత్రం కొంతకాలం ఇండస్ట్రీకి దూరం అవుతుందనే విషయం స్పష్టం అవుతుంది. ఏదేమైనా నిజంగానే సమంత ఒక బిడ్డకు జన్మనివ్వాలని అభిమానులు గట్టిగా ఆకాంక్షిస్తున్నారు. సమంత వ్యక్తిగత జీవిత విషయానికి వస్తే.. ఏ మాయ చేసావే సినిమా ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది. ఇదే సినిమాలో హీరోగా నటించిన నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. నాలుగేళ్లపాటు వైవాహిక జీవితంలో సంతోషంగా ఉండి, ఆ తర్వాత విడాకులు తీసుకొని విడిపోయారు. వివాహం తర్వాత ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న ఈమె.. ఆ తర్వాత మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధితో బాధపడి కొంతకాలం ఇండస్ట్రీకి కూడా దూరమైంది. ఇకపోతే మళ్లీ సినిమాలలో రీఎంట్రీ ఇచ్చిన ఈమె ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించి శుభం అనే సినిమాను నిర్మించి నిర్మాతగా సక్సెస్ అయ్యింది. ఇకపోతే ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరుతో ప్రేమలో పడిన ఈమె.. ఎట్టకేలకు 2024లో వివాహం చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించింది.

## ప్రేక్షకులను అలరించేలా చిత్రాలు ఉండాల్సిందే

### డబుల్ ఆక్యుపెన్సీ చిత్ర సక్సెస్ మీట్‌లో ఖుష్బూ

మనం నిర్మించే చిత్రాలు ప్రేక్షకులను అలరించేలా ఉండాలని ప్రముఖ నటి ఖుష్బూ పేర్కొన్నారు. అవ్నీ మూవీస్ పతాకంపై రూపొందిన 'డబుల్ ఆక్యుపెన్సీ'చిత్రం గతవారం విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సక్సెస్‌ను పురస్కరించుకుని తాజాగా చిత్రబృందం చెన్నై నగరంలో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఖుష్బూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఖుష్బూ మాట్లాడుతూ.. 'చిన్న చిత్రం ఇంతటి సక్సెస్ సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. మనం నిర్మించే సినిమా ప్రేక్షకులను అలరించాలి. వారు చెల్లించే డబ్బుకు తగిన విలువ ఉండాలి అని నా భర్త సుందర్ అంటుంటారు. ఈ చిత్రంతో ఆయన మాటలను మేము కూడా నిజం చేశాం. గత కొన్ని రోజులుగా నేను ఎంతో బిజీగా ఉన్నాను. నా పెద్ద కుమార్తె పెళ్ళి పనుల్లో బిజీగా ఉంది. నా భర్త సుందర్ 'పురుషన్' షూటింగ్, పెళ్ళి పనుల్లో క్షణం తీరికలేకుండా ఉన్నారు. నా చిన్న కుమార్తె ఈ చిత్ర నిర్మాణ పనులు చూసుకుంది. ఈ సినిమా నిర్మాణంలో పలు ఇబ్బందులు ఎదురైనప్పటికీ, వాటిని ఆమె విజయవంతంగా అధిగమించింది. నా పెద్ద కుమార్తె రెండు చిత్రాల్లో నటిస్తోంది. మరో నాలుగు చిత్రాలకు కమిట్ అయింది. గతంలో ఒక హీరోయిన్.. ప్రేమ, పెళ్ళి వంటి అంశాలపై మాట్లాడేందుకు భయపడేది. ఇప్పుడు కాలంతో పాటు అంతా మారిపోయిందని పేర్కొన్నారు.



## హిందీ పరిశ్రమలో రష్మికపై బిగ్ డిబేట్

: నేషనల్ క్రష్ రష్మిక మందన్న హైదరాబాద్ టు ముంబై ప్రయాణం గురించి తెలిసిందే. ఇటీవల బాలీవుడ్ లో అగ్ర హీరోల సరసన కథానాయికగా నటిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా ట్యాలెంటెడ్ హీరో షాహిద్ కపూర్ సరసన నటించిన బాలీవుడ్ చిత్రం 'కాక్‌టైల్ 2' విడుదలై మిశ్రమ స్పందన తెచ్చుకుంది. అయితే ఈ సినిమాలో రష్మిక మందన్న చెప్పిన హిందీ డైలాగ్ డెలివరీ, డిక్షన్ (ఉచ్ఛారణ)పైనా, డ్రెస్సింగ్ సెన్స్ పైనా సోషల్ మీడియాలో తీవ్రమైన చర్చ నడుస్తోంది. సినిమాలో రష్మిక హిందీ స్పష్టంగా లేదని, డైలాగులు సరిగ్గా పలకలేక ఇబ్బంది పడిందని నెటిజన్లు పెదవి విరుస్తున్నారు. అంతేకాదు డ్రెస్సింగ్ సెన్స్ పరంగా నేషనల్ క్రష్ గా పిలుచుకునే రష్మికను కృతి సనోన్ డామినేట్ చేసిందని వ్యాఖ్యానిస్తున్నారు. అకస్మాత్తుగా మాయమైన నటుడి కథఅయితే ఈ డిబేట్ లో చేరిన రష్మిక ఫ్యాన్స్ మాత్రం తనను వీలున్నంతవరకూ డిపెండ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. బాలీవుడ్ లో కృతి సనోన్ తన పీఆర్ స్ట్రాటజీని బలంగా మెయింటెయిన్ చేస్తోందని, రష్మికకు అది ఇంకా అలవాటు కాలేదని కొందరు సమర్థిస్తున్నారు. ఇక 'కాక్ టైల్ 2' చిత్రంలో రష్మిక హైదరాబాద్ అమ్మాయిగా నటించిందని కొందరు వ్యాఖ్యానించగా, తను ఢిల్లీ అమ్మాయిగా నటించిందని మరికొందరు తప్పును సరిదిద్దే ప్రయత్నం చేసారు. ఒక నార్త్ అమ్మాయిలా మాట్లాడటంలో రష్మిక తడబడిందనే డిబేట్ కూడా నడిచింది. అయితే హైదరాబాదీ మూలాలున్న దిల్లీ అమ్మాయి డైలాగ్ డెలివరీ అలాగే ఉండాలంటూ కొందరు తనను సమర్థించారు.బాలీవుడ్‌లో వరుసగా సినిమాలు చేయాలనుకుంటే రష్మిక తన హిందీ ఉచ్ఛారణపై మరింత దృష్టి పెట్టాలని లేదా చక్కగా డబ్బింగ్ ఆర్టిస్ట్‌ని వాడుకుంటే మంచిదని నెటిజన్లు ఉచిత సలహా ఇస్తున్నారు. అంతేకాదు.. హిందీ రివ్యూల్లో కృతి పాత్రకు ఉన్న ప్రాధాన్యత రష్మిక పాత్రకు లేకుండా పోయిందని.. రష్మికపై కుట్ర జరిగిందని ఒక వర్గం ఫ్యాన్స్ విశ్లేషించారు. మరోవైపు ఈ సినిమాలో రష్మిక పాత్ర నిడివి కూడా చాలా తక్కువగా ఉండటంపై ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ ఇందులో లీడ్ హీరోయిన్‌గా కాకుండా ఒక ఎక్స్‌టెండెడ్ కామియో పాత్రలాగా మాత్రమే అనిపించిందని, ఇంత చిన్న పాత్రకు అంత పెద్ద హీరోయిన్ ఎందుకు ఓకే చెప్పిందో అర్థం కావడం లేదని ఫ్యాన్స్ ఆవేదన చెందుతున్నారు. ఇదంతా కృతి పీఆర్ స్ట్రాటజీ అని కూడా విమర్శిస్తున్నారు. అయితే ఇటీవల ప్రమోషన్స్ లో గుంపుగా మీద పడుతున్న జనం నుంచి రష్మికను కాపాడేందుకు కృతి సనోన్ ఒక రక్షక భటుడిలా వ్యవహరించిన వీడియోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. నిజానికి రష్మికను ఒక సోదరిలా ఆదరించే కృతి తనపై ఎలాంటి పీఆర్ ట్రిక్స్ ప్లే చేయదని కూడా కొందరు విశ్లేషించారు.




Printed by Published by **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH** on behalf of **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH**, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor **RAGHURAMA RAJU KALIDINDI.** PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com